01ATP17_01ATP17.qxd 17-08-2026 PM 10:23 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

మంగళవారం 18 ఆగస్టు 2026 | పేజీలు : 04

ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు స్థలపరిశీలన చేసిన జిల్లా కలెక్టర్,ఎస్పీ

అధికారులతో మాట్లడుతున్న జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్,జిల్లా ఎస్పీ జగదీష్

బుక్కరాయసముద్రం ఆగష్టు 17 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ నెల 22న అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గంలో పర్యటనకు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో బుక్కరాయసముద్రం మండల పరిదిలోని కొర్రపాడులో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల, సిద్దరాం పురం గ్రామాలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు పరిసర ప్రాంతాలను ఎస్.డబ్ల్యు.పి.సి షెడ్‌ను పరిధిలో సోమవారం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్,ఎస్పీ జగదీష్ తో కలిసి స్థల పరిశీలన చేశారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల జనాభా,ఇళ్ల వివరాలు,ఆయా పంచాయితీలలో ఎస్.డబ్ల్యు.పి.సి షెడ్లు స్వచ్ఛ రథంలు, రోజు చెత్తసేకరణ,కమ్యూనిటీ సోక్‌పిట్టు, మ్యూజిక్ డ్రైన్స్,కంపోస్ట్‌పిట్టు,కిచిన్ గార్డెన్,స్వచ్ఛంధ్ర, కింద క్లీనింగ్ యక్టివిటీలు,తదితర వివరాలను జిల్లా కలెక్టర్ ఆరా తీశారు.ఆయా ప్రాంతాల్లో ఎంత భూమి అందుబాటులో ఉంది హెలీప్యాడ్ ఏర్పాటు,సభా కార్యక్రమంకోసం అవసరమైన స్థలం కోసం పలుచోట్ల పర్యటించి పలు వివరాలను జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీ అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో డిపిఓ నాగరాజు నాయుడు,తహశీల్దార్ శ్రీధర్‌మూర్తి,ఎంపిడివో సాల్మన్,అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సునీత,సిఐ సుబ్బరాయుడు, ఎస్ఐ ఆంజనేయులు, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తాడిపత్రిలో భూ వ్యవహారంలో

నలుగురు ఉద్యోగులు సస్పెన్షన్

కలెక్టర్ ఆదేశాలతో రెవెన్యూ శాఖలో ప్రకంపనలు

- మరో ముగ్గురికి చార్జ్ మెమోలు - దాదాపు 20 కోట్లు విలువ చేసే భూమిపై నిబంధనలకు విరుద్ధంగా నిర్ణయాలు

- ల్యాండ్ సీడింగ్ రిజిస్టర్‌లోనే మార్పులకు సన్నాహాలు - అవినీతికి పాల్పడిన అధికారులపై జిల్లా కలెక్టర్ ఆనంద్ ఉక్కుపాదం

అనంతపురం, ఆగస్టు 17 ప్రభాతవార్త బ్యూరో

జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

అనంతపురం జిల్లా తాడిపత్రిలో దాదాపు 20 కోట్ల విలువ చేసే భూమి వ్యవహారంపై నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన అధికారులు, రెవెన్యూ సిబ్బందిపై అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఉక్కుపాదం మోపారు. దాదాపు 2.40 సెంట్ల భూమిని నిషేదిత ఆస్తుల జాబితా నుంచి తొలగించే విషయంలో అక్రమాలు జరిగాయని జిల్లా కలెక్టర్ నేతృత్వంలోని విచారణ బృందం నిర్ధారణకు వచ్చింది. సంబంధిత అధికారులు భూ రికార్డులను సక్రమంగా పరిశీలించక పోవడం రికార్డుల్లోని వ్యత్యాసాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురాకపోవడం, విధి నిర్వహణలో తగిన జాగ్రత్తలు పాటించకపోవడం వంటి అభియోగాలపై జిల్లా కలెక్టర్ ఆనంద్, నలుగురు ఉద్యోగులను సస్పెన్షన్ చేశారు. మరో ముగ్గురికి చార్జ్ మెమో జారీ చేయడం రెవెన్యూ శాఖలో ప్రకంపనలు రేపుతోంది. తాడిపత్రిలో అప్పటి తహశీల్దారు ప్రస్తుతం డిప్యూటీ తహశీల్దారు అయిన ఈ.సోమశేఖర్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ బి.ఈశ్వర్‌రెడ్డి, గ్రామ రెవెన్యూ అధికారి కె.వెంకటస్వామి, జూనియర్ అసిస్టెంట్ ఎస్.మహ్మద్ షఫిలను జిల్లా కలెక్టర్ ఆనంద్ సస్పెన్షన్ చేయడంతోపాటు వారికి చార్జి మెమోలను కూడా జారీ చేశారు. అదే విధంగా ముగ్గురికి చార్జ్ మెమోలు యిచ్చారు. చార్జ్ మెమోలు అందుకున్న వారిలో అనంతపురం ఆర్డిఓ కార్యాలయం డిప్యూటీ తహశీల్దారు యు.రాజేంద్ర ప్రసాద్, కలెక్టర్ కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ కె.పవన్‌కుమార్, అనంతపురం ఆర్డిఓ కార్యాలయం అప్పటి డిఏఓ ఇన్‌చార్జ్ ఎస్‌బి.కుళ్లాయప్పలకు చార్జ్ మెమోను జిల్లా కలెక్టర్ ఆనంద్ జారీ చేశారు. ఈ వ్యవహారంలో నలుగురు ఉద్యోగులను సస్పెన్షన్ చేసి మరో ముగ్గురు ఉద్యోగులకు చార్జ్ మెమోలు జారీ చేసి శాఖా పరమైన విచారణకు కలెక్టర్ ఆదేశించారు. వివరాల్లోకి వెళ్తే.. తాడిపత్రి మండలం తాడిపత్రి గ్రామంలో సర్వే నెంబర్ 770-ఈ2లోని 2.40 ఎకరాల భూమిని రిజిస్ట్రేషన్ చట్టంలోని సెక్షన్ 22-ఎ (1),(డి), నిషేదిత ఆస్తుల జాబితాని తొలగించేందుకు జరిగిన ప్రక్రియపై జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సమగ్రంగా రికార్డులను పరిశీలించారు. రికార్డుల పరిశీలనలో భాగంగా ల్యాండ్ సీలింగ్ రిజిస్ట్రర్‌లోని నమోదులో మార్పులు జరిగినట్లు కనిపించడం, తహశీల్దారు కార్యాలయంలో ల్యాండ్ సీలింగ్ రిజిస్ట్రర్‌లో 17, 18 పేజీలు కనిపించక పోవడం, 1బి రిజిస్ట్రర్, అడంగ్‌లో డి పట్టా (ఎల్‌సి)గా నమోదు ఉండటం, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్‌లో సీలింగ్ ల్యాండ్ ప్రస్తావన ఉండటం, ఆర్డిఓ కార్యాలంలోని ల్యాండ్ సీలింగ్ రిజిస్ట్రర్‌లో సిసి నెంబర్ 2963/75 తాడిపత్రి కింద సర్వే నెంబర్ 770-ఈ2గా 2.40 ఎకరాల భూమికి సంబంధించి నమోదు అయి వుండటం వంటి అంశాలు కలెక్టర్ విచారణలో గుర్తించారు. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులు భూ రికార్డులను సక్రమంగా పరిశీలించక పోవడం, రికార్డుల్లోని వ్యత్యాసాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురాక పోవడం, విధి నిర్వహణలో తగిన జాగ్రత్తలు పాటించకపోవడం తదితర కారణాలతో శాఖ పరమైన విచారణకు జిల్లా కలెక్టర్ ఆనంద్ ఆదేశించారు. అందులో భాగంగా నలుగురు ఉద్యోగులను సస్పెండ్ చేయడంతోపాటు మరో ముగ్గురికి చార్జి మెమోలు జారీ చేశారు. ఇందులో బాగంగా సస్పెన్షన్‌కు గురైన అప్పటి తహశీల్దారు, ప్రస్తుత డిప్యూటీ తహశీల్దారు డి.సోమశేఖర్, సంబంధిత రెవెన్యూ, ల్యాండ్ సీలింగ్ రికార్డులను పూర్తిగా పరిశీలించకుండా ప్రతిపాదన సమర్పించారని, అధికారుల దర్యాప్తులో తేలింది. రికార్డుల్లోని ముఖ్యమైన

>> 4

మిరప పంట వాడిపోతుంటే

కడుపు తరుక్కుపోతుంది

❖ కళ్ళముందు నీళ్లు ఉన్నా వాడకూడదు అంటే ఎలా? ❖ భార్యల నగలను తాకట్టుపెట్టి పంటలను సాగు చేస్తున్నాం..

❖ నీళ్లు ఇవ్వకుంటే కొంత విషం ఇచ్చి చంపండి అంటున్న రైతులు ❖ విద్యుత్ కనెక్షన్లు తొలగించడంతో ధర్నాకు దిగిన రైతులు

రహదారిపై ధర్నా చేస్తున్న రైతులు

వజ్రకరూరు, ఆగస్టు 17, (ప్రభాతవార్త)

ఎలినినో ప్రభావం వల్ల హంద్రీ నీవా నీవా నీటిని తాగునీటికి మాత్రమే వాడాలని, కెనాల్స్ నుంచి అక్రమంగా సాగునీటికి వాడకూడదని అనంతపురం జిల్లా కలెక్టర్ ఆనంద్ ఆదేశాలు జారీచేసిన నేపథ్యంలో ఆదేశాల అమలుకు అధికార యంత్రాంగం నడుం బిగించింది. ఈ క్రమంలో అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం వజ్రకరూరు మండలం రైతులు ఆందోళనకు దిగడం చర్చని అంశంగా మారింది...

రైతులకు విషమిచ్చి చంపండి. కళ్ళముందు పోతున్న నీటిని వాడుకోవద్దు అంటే ఆంక్షలు విధిస్తే ఎలా అంటూ ఆవేదనతో ఉరవకొండ గుంతకల్ ప్రధాన రహదారిపై రైతులు ధర్నాకు దిగిన సంఘటన సోమవారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. హంద్రీనీవా సుజల స్రవంతి కాలువ ను ఏర్పాటు చేసినప్పటి నుంచి కృష్ణా జలాలను వాడుకుంటూ రైతులు పొలాలను సాగు చేస్తున్నారు. ఎప్పటిలాగే ఈ సంవత్సరం కూడా మిరప పంటను కాలువ నీటిని నమ్ముకుని వందలాది ఎకరాలలో మండలంలో సాగు చేస్తున్నారు. ప్రస్తుత ఎల్ నినో పరిస్థితుల నేపథ్యంలో తీవ్రవర్ష భావ పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో భూగర్భ జలాలు అడుగంటి పోయాయి. మెట్ట ప్రాంతాలలో వర్షాధారం క్రింద సాగు చేస్తున్న పంటలు వర్షం లేక ఎండిపోయే పరిస్థితి నెలకొంది. వారం రోజుల క్రితం హంద్రీనీవా నీరు రావడంతో రైతులు వందలాది ఎకరాలలో మిరప పంటను సాగు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో హెచ్ ఎన్ ఎస్ ఎస్ అధికారులు సోమవారం పొట్టిపాడు ఫీడర్ ఛానల్ లోని 11 కెవి జంపర్ ను కట్ చేశారు. రైతులకు సంబంధించిన విద్యుత్ కనెక్షన్లు కు త్రీ పేజ్ రాక విద్యుత్ మోటార్లు ఆడకుండా నిలిచిపోయాయి. మోటర్లు నిలిచిపోవడంతో పంటలకు నీరు అందలేదు. దీంతో ఆగ్రహించిన రైతన్నలు మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ వద్ద ఉరవకొండ గుంతకల్ ప్రధాన రహదారిపై 3 ఫేస్ కనెక్షన్ ను పునరుద్ధరించాలంటూ రహదారిపై ట్రాక్టర్ ను అడ్డంగా ఉంచి ధర్నాకు దిగారు. ఇరువైపులా పదుల సంఖ్యలో వాహనాలు రహదారిపై నిలిచిపోయాయి. సమాచారం అందుకున్న పోలీసులు ధర్నా వద్దకు చేరుకుని రైతులను ధర్నాను విరమింపచేసే ప్రయత్నం చేయగా.... రైతులు ఆవేదనతో లక్షలాది రూపాయలు వెచ్చించి పంటలను సాగు చేస్తే

రహదారిపై నిలిచిపోయిన వాహనాలు

ఉన్నపలంగా విద్యుత్ కనెక్షన్లు ఎలా కట్ చేస్తారంటూ ప్రశ్నించారు. అప్పులు చేసి వారి భార్యల నదులను తాకట్టుపెట్టి పెట్టుబడులుగా పెట్టామన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో పంటలు పండక పోతే ఆత్మహత్య చేసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా కనెక్షన్ ఎలా కట్ చేస్తారు అంటూ అధికారులు నిలదీశారు. మూడు నెలలుగా నిద్రపోయారా అంటూ ప్రశ్నించారు. కళ్ళు ముందు నీళ్ళు పోతూ ఉంటే వాడుకోకుండా ఉండమంటే ఎలా అంటూ వాదనకు దిగారు. కళ్ళ ముందు వాడిపోయే పరిస్థితి చూడాలంటే కడుపు తరుక్కుపోతుందన్నారు. ఇలాంటి పరిస్థితులు కంటే రైతులకు విషమిచ్చి చంపాలంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్ఐ నాగ స్వామి చరవాణిలో రైతులతో మాట్లాడుతూ విద్యుత్ అధికారులతో మాట్లాడి త్రీఫేస్ కనెక్షన్ పునరుద్ధరిస్తానని హామీ ఇవ్వడంతో వారు ధర్నాను విరమించారు.

ఒక్క పంటకైనా నీళ్లిచ్చి

రాయలసీమ రైతులను ఆదుకోండి

- హంద్రీనీవాకు లైనింగ్ చేయించడంవల్ల భూగర్భ జలాలు అడుగంటాయి - ఒక్క ఎకరాకు నీళ్లు ఇవ్వకుండా సీఎం సొంత జిల్లాకు నీళ్లు తీసుకెళుతున్నారు

- పంటలను కాపాడుకోవడానికి నీళ్లు వాడుకోకుండా రైతులను అడ్డుకోవడం దారుణం - విలేఖరులతో రాష్ట్ర శాసన మండలి సభ్యులు వై.శివరామిరెడ్డి

ఉరవకొండ, ఆగస్టు 17 ప్రభాతవార్త

ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి

రాయలసీమ రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని, వ్యవసాయానికి పెద్దపీట వేస్తాం, రైతులను అన్నివిధాల సహాయ సహకారాలు అందిస్తామని గొప్పలు చెబుతున్న ప్రభుత్వం క్షేత్రస్థాయిలో మాత్రం భిన్నంగా వ్యవహరిస్తుండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రాష్ట్ర శాసన మండలి సభ్యులు వై.శివరామిరెడ్డి వాపోయారు. సోమవారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి మాట్లాడుతూ కళ్లముందనే హంద్రీనీవా కాలువలో నీరు తరలిపోతుంటే ఆ నీటిని వాడుకునే పరిస్థితిలేక రైతులు మనోవేదనకు గురవుతున్నారన్నారు. రైతులు ముందస్తుగా పంటలు పెట్టుకొని వర్షాభావ పరిస్థితుల కారణంగా పంటలు ఎండిపోతుంటే కాలువ నీటిని వాడుకోవడానికి యత్నిస్తుంటే నీటిని వాడుకుంటే కేసులు పెడతాం, మోటార్లు ఎత్తుకుపోతామని అధికారులు కాలువపై తిరుగుతూ రైతులను బెదిరించడం దారుణమన్నారు. కనీసం ఒక్క పంటకైనా నీళ్లు అందించి చిన్న, సన్నకారు రైతులను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. రెండేళ్ళుగా అతివృష్టి, అనావృష్టివల్ల పంటలు దెబ్బతిన్నాయని అయితే ప్రభుత్వం మాత్రం రైతులను ఆదుకోవడానికి ఎలాంటి చర్యలు చేపట్టలేదని వాపోయారు. కరువు మండలాలుగా ప్రకటించినా పరిహారం, బీమా అందించలేదన్నారు. రాష్ట్రంలో రైతుల గోడు ప్రభుత్వానికి పట్టడంలేదని అధికారిక లెక్కల ప్రకారమే అనంతపురం జిల్లాలో 7.10 లక్షల ఎకరాల సాగుభూమి బీడుగా ఉందన్నారు. తుంగభద్ర జలాలు ఆధారంగా రాయదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాల్లో రైతులు నార్లు వేసుకోగా నీళ్ల వాడుకోకూడదన్న నిబంధనలతో వారి పరిస్థితి అగమ్యగోచరంగా మారిందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో అధికార ప్రజాప్రతినిధులు మాటలకు, రాజకీయాలకే పరిమితం కాకుండా రైతుల గురించి కాస్త ఆలోచించాలన్నారు. పక్క రాష్ట్రాలు వాళ్ల వాటా నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవడానికి ప్రయత్నిస్తుంటే ఇక్కడ మాత్రం ముఖ్యమంత్రి తన నియోజకవర్గానికి నీళ్లు తరలించుకొని మెప్పు పొందాలని చూస్తున్నారుతప్ప రాయలసీమలోని కరువు జిల్లాలైన అనంతపురం, సత్యసాయి, కర్నూల్ రైతాంగంను ఎలా ఆదుకోవాలన్న విషయం గురించి పట్టించుకోవడం లేదన్నారు. వర్షాభావ పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ పంటల సాగుపై కూడా దృష్టి సారించలేదని వాపోయారు. హంద్రీనీవా ప్రధాన కాలువకు లైనింగ్ చేసి 52 టీఎంసీల నీళ్లు తీసుకొచ్చి ఒక్క ఎకరాకు నీళ్లు ఇవ్వకుండా ముఖ్యమంత్రి తన జిల్లాకు నీళ్లు తరలించుకొని పోతున్నా రాయలసీమ జిల్లాలోని అధికార పార్టీల ప్రజా ప్రతినిధులు ఇదేమని ప్రశ్నించడంలేదని ఎద్దేవా చేశారు. హంద్రీనీవాకు లైనింగ్‌వల్ల భూగర్భ జలాలు అడుగంటి ఉద్యాన రైతులు అల్లాడిపోతున్నారన్నారు. సాగుచేసిన పంటలు వాడుముఖం పట్టడంతో వారి ఆవేదన వర్ణణాతీతంగా మారిందన్నారు. హంద్రీనీవా ద్వారా 52 టీఎంసీల నీళ్లు తెచ్చామని, 160 చెరువులు నింపామని ప్రభుత్వం గొప్పలు చెబుతోందని అయితే వాస్తవ పరిస్థితులు పూర్తి భిన్నంగా ఉన్నాయన్నారు. ప్రభుత్వం రైతులకు ఒక్క పంటకైనా సాగునీటిని అందించి ఆదుకోవాలని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి కోరారు.

అనంతపురంలో వెలుగు చూసిన మరో భారీ భూ కబ్జా

- నఖిలీ డాక్యుమెంట్, పలు సర్వే నెంబర్లు సృష్టించి అక్రమ రిజిస్ట్రేషన్లు - బాధితుడు వై.భాస్కర్‌రెడ్డి జిల్లా అధికారులకు ఆధారాలతో ఫిర్యాదు

అనంతపురం, ఆగస్టు 17 ప్రభాతవార్త బ్యూరో

జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తున్న బాధితుడు వై.భాస్కర్‌రెడ్డి

అనంతపురం పట్టణం పరిసర ప్రాంతాల్లో ఖాళీ స్థలాలే లక్ష్యంగా సాగుతున్న మరో భూ కబ్జా రాకెట్ బయట పడింది. నఖిలీ డాక్యుమెంట్, పలు సర్వే నెంబర్లు కొత్తగా సృష్టించి ల్యాండ్ గ్రావర్ మంచూరి తిరుమల రెడ్డి, అతని భార్య స్వర్ణలత, అక్రమ రిజిస్ట్రేషన్లు చేసుకున్నారని, వై.భాస్కర్‌రెడ్డి, మరికొంత మంది బాధితులు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశారు. గ్రీవెన్స్ సెల్‌లో సోమవారం అక్రమ రిజిస్ట్రేషన్లపై రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయడంతోపాటు మున్సిపల్, పోలీసు అధికారులకు కూడా వై.భాస్కర్‌రెడ్డి, ఇతర బాధితులు ఫిర్యాదు చేశారు. బాధితుడు వై.భాస్కర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం అనంతపురం నగరంలోని సాయినగర్ మెయిన్‌రోడ్డులో నివాసం ఉంటున్న మంజూరు తిరుమల రెడ్డి, అతని భార్య స్వర్ణలత, రాజకీయ ప్రాభల్యము, రౌడీమూకల మద్దతుతో అమాయకపు ప్రజల ప్లాట్లను ఆక్రమించుకుంటున్నారని బాధితులు తెలిపారు. నఖిలీ డాక్యుమెంట్ నెంబర్ 185/2020 అక్రమాలకు సంబంధించి అనంతపురంలోని పాపంపేటలో సర్వే నెంబర్ 102-6కు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. 1951 నుంచి చట్టబద్ధ మైన హక్కులు ఈ స్థలంపై ఉన్నాయి. 1951 లింకు డ్యాంకు మెంట్ ద్వారా ఉన్న ఆస్తిని 1961లో ఇ.లక్ష్మిదేవి (భర్త బి.సుబ్బరాయుడు) కొనుగోలు చేశారు. 1968నెల్లూరు సెటిల్ మెంట్ ఆర్డర్ ద్వారా ఈ స్థలానికి పూర్తి హక్కులు ఈ.లక్ష్మిదేవికి వచ్చాయి. 1969 నుంచి అడంగల్, పసలి, 1బి రికార్డుల్లో బి.లక్ష్మిదేవి పేరు వుంది. 2020లో (నోటీస్ 17-06-2020) నివేదిక, 15-16-07-2020 సర్వేయర్ ప్రతాప్‌రెడ్డి నివేదిక, 2020-24 సరే ్వల ప్రకారం సర్వే నెంబర్ 102-6 లోని ప్లాట్ నెంబర్ 6కు స్పష్టమైన సరిహద్దులు

>> 4

ఆన్‌లైన్ ఫొటోలకే తూట్లు!

- పని మొదలు.. పని ముగింపు ఫొటోలు తప్పనిసరి అయినా అమలులో అక్రమాల ఆరోపణలు..

- ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్ల తీరుపై అనుమానాలు.. పాత పనులకు కొత్త బిల్లులా?



గార్లదిన్నె, ఆగష్టు 17,ప్రభాత వార్త:

గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించడంతో పాటు పనుల్లో పారద ర్శకత తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం వీబీ-జీ రామ్ జీ ఉపాధి పథకంలో ఆన్‌లైన్ పర్యవేక్షణకు ప్రాధాన్యం ఇచ్చింది. పనిని ప్రారంభించే సమయంలో, పని పూర్తయిన తర్వాత సంబంధిత వివరాలతో ఫొటోలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. అయితే గార్లదిన్నె మండలంలో ఈ విధానానికే ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్లు తూట్లు పొడుస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.పని ప్రదేశంలో వాస్తవంగా ఎంతమంది కూలీలు పనిచేశారు? ఎన్ని రోజులు పని జరిగింది? ఎంత మేర పని పూర్తయింది? అనే అంశాలకు ఆధారంగా ఉండాల్సిన ఆన్‌లైన్ ఫొటోలు, మస్టర్‌రోల్స్, పని వివరాల్లో అవకతవకలు జరుగుతున్నాయన్న ఆరోపణలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి.

పని చేయకపోయినా ఖాతాల్లోకి డబ్బులా?

పని ప్రదేశానికి వెళ్లని కొందరి బ్యాంకు ఖాతాల్లో సైతం ఉపాధి వేతనాలు జమ అవుతున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. మరోవైపు గతంలో పూర్తయిన పనులకే కొత్తగా బిల్లులు సృష్టిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక్కొక్కరికి ఒక్కో రేటు అన్నట్లుగా చెల్లింపులు జరుగుతున్నాయన్న విమర్శలు కూడా ఉన్నాయి. ఇవన్నీ నిజమా కాదా అన్నది తేలాలంటే ఆన్‌లైన్‌లో నమోదైన ఫొటోలు, మస్టర్‌రోల్స్, జాబ్‌కార్డులు, కొలత పుస్తకాలు, బిల్లులు, ఎఫ్‌టీఓలు, కూలీల బ్యాంకు ఖాతాల్లో జమ అయిన మొత్తాలను ఒకేసారి పోల్చి చూడాల్సి ఉంటుంది.

ఫొటో ఒకటి.. పని మరొకటా?

ఆన్‌లైన్‌లో ఫొటో నమోదైందంటే పని వాస్తవంగా జరిగినట్టేనా? ఫొటోలో కనిపిస్తున్న కూలీలే మస్టర్‌లో ఉన్నారా? ఫొటో తీసిన తేదీ, పని జరిగిన తేదీ ఒకటేనా? పని పూర్తయిన తర్వాత తీసిన ఫొటోలో నిజంగా అదే పని కనిపిస్తుందా? అనే అంశాలపై అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.ఆన్‌లైన్ ఫొటోలు ఉన్నాయంటే సరిపోదు.. క్షేత్రస్థాయిలో పని జరిగిందా లేదా చూడాలి" అని కూలీలు అంటున్నారు.

జిల్లా అధికారులు ప్రత్యేక విచారణ చేపట్టాలి.

గార్లదిన్నె మండలంలోని అన్ని గ్రామాల్లో ఉపాధి పనులపై జిల్లా స్థాయి ప్రత్యేక బృందంతో తనిఖీలు నిర్వహించి, ఆన్‌లైన్ ఫొటోలు-మస్టర్‌రోల్స్-జాబ్‌కార్డులు-బ్యాంకు చెల్లింపులు-క్షేత్రస్థాయి పనులను పరస్పరం పోల్చి చూడాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు, అక్రమంగా చెల్లించిన ప్రభుత్వ నిధులను రికవరీ చేయాలని కోరుతున్నారు.పేద కూలీలకు అందాల్సిన ఉపాధి నిధులు.. అక్రమాలకు అడ్డాగా మారకూడదని గ్రామస్థులు స్పష్టం చేస్తున్నారు.

వర్షాభావ పరిస్థితులపై సమగ్ర ప్రణాళికతో రైతులను ఆదుకోవాలి

- అసెంబ్లీలో రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

రాయదుర్గం ఆగస్టు 17 ప్రభాతవార్త

అసెంబ్లీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు

రాయలసీమలో నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం సమగ్ర ప్రణాళికతో చర్యలు చేపట్టాలని ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. సోమవారం అసెంబ్లీ సమావేశాల్లో వర్షాభావ పరిస్థితుల వల్ల రైతులు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆయన ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా వెనుకబడ్డ రాయలసీమ ప్రాంతంలో ఎల్‌నినో ప్రభావం కారణంగా తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయన్నారు. దీంతో పంటల సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గిపోయిందని కాలవ ఆందోళన వ్యక్తపరిచారు. ప్రకృతిని మనం నియంత్రించలేమని, అయితే ప్రకృతికి అనుగుణంగా వ్యవసాయ విధానాలను మార్చుకుని రైతులను ఆదుకునేలా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం ఇప్పటికే రైతులకు సబ్సిడీపై విత్తనాలను అందించిందని, అయితే సకాలంలో వర్షాలు కురవకపోవడంతో సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గిపోయిందని తెలిపారు. ప్రస్తుత సీజన్లో ఉమ్మడి అనంతపురం జిల్లాలో సాధారణంగా 3.43 లక్షల హెక్టార్లలో పంటలు సాగు కావాల్సి ఉండగా, ఇప్పటివరకు కేవలం 1.68 లక్షల హెక్టార్లలో మాత్రమే సాగయ్యాయన్నారు. సాధారణ విస్తీర్ణంలో కేవలం 49 శాతానికి మాత్రమే పంటల సాగు పరిమితమైందని వివరించారు. సాగు చేసిన పంటలు సైతం వర్షాభావం కారణంగా ఎండిపోతుండటంతో రైతులు పెట్టుబడులు కోల్పోయి తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంటలను సాగు చేసిన రైతుల్లో చాలామంది పంటల బీమాపై ఆధారపడి బీమా చేసుకున్నారని, అయితే పంట పెట్టుబడి, ఆశించిన దిగుబడితో పోలిస్తే బీమా ద్వారా లభించే పరిహారానికి గణనీయమైన వ్యత్యాసం ఉంటుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ప్రత్యేకంగా ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రైతన్నకు కష్టం వచ్చిన ప్రతిసారీ చంద్రబాబు అండగా నిలుస్తూ వస్తున్నారని గుర్తు చేశారు. రాయలసీమ రైతాంగానికి చంద్రబాబు రక్షకుడిగా నిలిచిన సందర్భాలు అనేకం ఉన్నాయన్నారు. పంటలు నష్టపోయినప్పుడు ప్రభుత్వం ద్వారా పంట నష్టపరిహారం ఇస్తూ రైతులను ఆదుకోవడంలో

>> 2

ఏఎస్ఓ పోస్టు భర్తీలో నిర్లక్ష్యం..!

జిల్లా విద్యాశాఖలో కీలకమైన పోస్టు మూడు నెలలుగా ఖాళీ

కొత్తవాళ్లు వచ్చేంతవరకు పాత ఏఎస్ఓ కు ఇన్ ఛార్జ్ బాధ్యతలు

ఆయన పని చేస్తున్న స్థానంలో ఒక అకాడమిక్ ఇన్స్ట్రక్టర్ పోస్టు అలాట్

అధికారులను పక్కదారి పట్టించి పాఠశాలకు వెళ్లకుండా ప్రయత్నాలు

ఆ పోస్టు కోసం పలువురు టీచర్లు దరఖాస్తులు

రెగ్యులర్ డీఈఓ లేక దాదాపు మూడు నెలలుగా ఆగిన ఫైలు

ప్రస్తుత డీఈవో ఆ పోస్టును భర్తీ చేసేనా?

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 17 ప్రభాతవార్త

జిల్లా విద్యాశాఖలో కీలకమైన ఏఎస్ఓ పోస్టును భర్తీ చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. గతంలో పనిచేస్తున్న ఏఎస్ఓ ఆ పోస్టుకు రాజీనామా చేశారు. డీఈఓ లేక గత మూడు నెలల నుండి ఆ పోస్టు ఖాళీగానే ఉంది. ఆ పోస్ట్ కోసం దరఖాస్తులు వచ్చినప్పటికీ భర్తీ చేయకపోవడం పలు విమర్శలకు దారితీస్తుంది. అనంతపురం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో కీలకమైన ఏఎస్ ఓ పోస్టుకు ప్రభు

వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

: జర్నలిస్టుల సంఘం సభ్యులు

వినతి పత్రాన్ని అందజేస్తున్న జర్నలిస్టులు సంఘం నాయకులు

మడకశిర టౌన్, ఆగస్టు 17 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఆదేశాల మేరకు వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మడకశిర సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్ లక్ష్మీ నరసింహ కు. మడకశిర మండల వర్కింగ్ జర్నలిస్ట్ ఏపీయూడబ్ల్యూజే యూనియన్ అధ్యక్షుడు, కాపు రామాంజనేయులు. గౌరవ అధ్యక్షులు కృష్ణారెడ్డి.ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు హరిష్. ఉపాధ్యక్షులు గంగాధర్.ఇర్ఫాన్. నాగరాజు. హనుమంత రాయప్ప. లోకేష్. శ్యాంసుందర్. పవన్ కుమార్. నగేష్. లు సోమవారం డిప్యూటీ తాసిల్దార్ లక్ష్మీనరసింహకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే యూనియన్ అధ్యక్షులు,కాపు రామాంజినేయులు మాట్లాడుతూ : వర్కింగు జర్నలిస్టుల ప్రమాద బీమా పథకాన్ని వెంటనే పునరుద్ధరించాలి. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని, 201819 లో ఎన్నికల ముందు ప్రకటించిన హౌసింగ్ పథకం ఆచరణలో అమలుకు నోచుకోలేదు. అందువల్ల మరింత జాప్యం లేకుండా ఇళ్ల స్థలాల విషయమై సత్వర చర్యలు తీసుకోవాలని కోరారు. జర్నలిస్టులు వృత్తి ద్వారా సమాజానికి చేసిన సేవలను, వారికి తగిన వేతనాలు గానీ, ఉద్యోగ విరమణ పింఛను గానీ లేని పరిస్థితులను, వారి వయసును దృష్టిలో ఉంచుకుని విశ్రాంత జీవితాన్ని గౌరవప్రదంగా గడపడానికి వీలుగా పలు రాష్ట్రాల్లో అమలు చేస్తున్న పాత్రికేయ పింఛను పథకాన్ని మన రాష్ట్రంలో కూడా ప్రారంభించాలని జర్నలిస్టులపై పెరిగిపోతున్న భౌతిక దాడులు, బెదిరింపులు, దృష్టిలో ఉంచుకుని రాష్ట్రంలో జర్నలిస్టుల భద్రతకు ఒక ప్రత్యేక చట్టాన్ని తీసుకొనిరావాలని వినతి అందజేశారు. వినతిని జిల్లా ఉన్నతాధికారులకు పంపుతామని డిప్యూటీ తహసిల్దార్ కు తెలిపారు.

8 మంది అకాడమిక్ ఇన్స్ట్రక్టర్లు దరఖాస్తు ఆహ్వానం

బ్రహ్మసముద్రం ఆగస్టు 17 ప్రభాతవార్త

మండలంలో ఈ విద్యా సంవత్సరానికి గాను 13.08.2026 ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు 8 (ఎనిమిది) మంది "అకడమిక్ ఇన్స్ట్రక్టర్" లుగా నియమించడానికి అనుమతి లభించిందని మండల విద్యాధికారులు 1 2 తెలియజేశారు. ఆసక్తి ఉన్న అర్హులైన అభ్యర్థులు తమ దరఖాస్తును 16.08.2026 నుండి 19.08.2026 సాయంత్రం 5 గం. లోగా యం. ఈ. ఓ. కార్యాలయంలో అందించాలని తెలియజేశారు. సదరు గ్రామ, మండలానికి చెందిన స్థానిక అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. స్థానిక గ్రామం, మండలంలో ఎవరూ లభించని పక్షంలో ఇతర మండలాల అభ్యర్థులను పరిశీలిస్తారు. అదేవిధంగా ఒకవేళ ఆ పోస్టుకు టెట్ అర్హత సాధించిన అభ్యర్థులు ఎవరూ అందుబాటులో లేకపోతే, సదరు పోస్టుకు అవసరమైన అకడమిక్ మరియు ప్రొఫెషనల్ అర్హతలు ఉన్న అభ్యర్థులను పరిశీలిస్తారు. నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారులు తెలియజేశారు. ఖాళీల వివరాలు : 1) భైరవాణి తిప్ప ్ల 1, 2) బొబ్బర్లపల్లె ల్లీ 1, 3) గుడిపల్లె ల్లీ 1, 4) పాల వెంకటాపురం ల్లీ 1, 5) పోలేపల్లి ్ల 1, 6) వేపులపర్తి ల్లీ 1, 7) వేపులపర్తి ్జబీళీ 2. పై ఖాళీలకు అర్హత గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు.

చిన్నారి వైద్యం కు కాలవ భరత్ విరాళం

డి.హిరెహాళ్ ఆగస్టు 17 ప్రభాతవార్త

విరాళ అందిస్తున్న కాలవ భరత్

నేను సైతం తన వంతు సహాయంగ చిన్నారి జీవన్ ప్రీత్ వైద్యం కోసం అంటు తెదేపా యువ నాయకుడు, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తనయుడు కాలవ భరత్ విరాళం వితరణ చేశారు. సోమవారం రాయదుర్గం పట్టణంలోని తమ నివాసంలో ఆయన డి.హిరెహాళ్ మండలం చెర్లోపల్లి ఎంపీటీసీ మొండి మల్లికార్జున తో కలిసి డి.హిరెహాళ్ మండలం సోమలాపురం గ్రామానికి చెందిన అనారోగ్యంతో బాధపడుతున్న చిన్నారి తండ్రి దుర్గేష్ కు రూ.50,000లు నగదు అందజేశారు. ఎంపీటీసీ ద్వారా ఆయన చిన్నారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని చిన్నారి మెరుగైన వైద్యం కోసం ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఆ కుటుంబానికి అండగా నిలిచి చిన్నారికి మెరుగైన వైద్యం అందే వరకు తన వంతు సహాయం అందిస్తానని భరోసా ఇచ్చినట్లు ఎంపీటీసీ తెలిపారు. ఆపదలో ఉన్న చిన్నారి కుటుంబానికి మానవత్వంతో అండగా నిలిచి ఆర్థిక సహాయం అందించి ధైర్యం చెప్పి చిన్నారికి వెంటనే మెరుగైన వైద్యం చికిత్సలు చేయించాలని తెలిపారని చిన్నారి కుటుంబ సభ్యులతో పాటు ఎంపీటీసీ ఆయనకు అభినందనలు తెలుపుతూ కృతజ్ఞతలు చెప్పారు.

ఘనంగా శ్రీ మంజునాథ స్వామి 52వ ఆరాధన మహోత్సవం

బెలుగుప్ప ఆగస్టు 17 ప్రభాత వార్త

బెలుగుప్ప మండల కేంద్రంలో ఘనంగా శ్రీ మంజునాథ స్వామి 52వ ఆరాధన ఉత్సవాలు నిర్వహించారు సోమవారం నా డు తెల్లవారుజామున మూడు గంటలకు నేత్ర మీలనం ఉత్సవ విగ్రహాలను ప్రాణ ప్రతిష్ట ప్రతిష్ట హోమము పూర్ణహుతి షోడా సోహానచార పూజ కార్యక్రమం శ్రీ మంజునాథ స్వామి ఆలయంలో మందు మంజునాథ స్వామిని అధిక సంఖ్యలో భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు కూడా నిర్వహించారు మంజునాథ స్వామి కి పంచామృత అభిషేకం ఏక వారా రుద్రాభిషేకం రసభిషేకం బిల్వ అర్చన కుంకుమార్చన పూజలు నిర్వహించారు అందులో భాగంగా శివపార్వతులు కళ్యాణం స్వామి వారిచే నిర్వహించి స్వామివారి లడ్డు ప్రసాదం వేలం వేగా 9000 రూపాయలు వేలంలో మట్టం శివ శంకర్ సొంతం చేసుకున్నాడు వచ్చిన భక్తాదులందరూ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు సాయంత్రం మేళ తాళాలతో భజన బృందం చే స్వామి వారిని రథోత్సవం మహా మంగళహారతి తీర్థ ప్రసాద వినియోగం రాత్రి యందు భజన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

హెచ్ ఎల్ సి కార్యాలయం ముందు రైతుల ధర్నా

: నీటిని విడుదల చేసి రైతులని ఆదుకోవాలని విన్నపం

ఆందోళన చేస్తున్న రైతులు

కనేకల్లు ఆగస్టు 17 ప్రభాతవార్త

హెచ్ సి ఆయకట్ట కింద వరి పంటలు సాగు చేస్తున్న రైతులు ఈ సంవత్సరం వరి నారుకు నీరు లేకపోవడం వలన ఎండిపోతున్నాయని వరి ససినారును బ్రతికించాలని రైతులు హెచ్ ఎల్ సి కార్యాలయం ముందు సోమవారం ఆందోళన చేపట్టారు. తుంగభద్ర నీరు విడుదల కాకముందే వరి మాగాని నాటులు వేయడం ప్రతి ఏడు ఆనవాయితీగా రైతులు వేస్తున్నారు. కనేకల్లో నీరు వస్తాయన్న నమ్మకంతో రైతులు వరిమగనులు ససివేసి ఎదురు చూడ సాగారు కానీ చివరకు ఆశ నిరాశ మిగిలిందని రైతులు ఆందోళన చెందుతున్నారు. వరి నాట్లు వేసేందుకు వరి వేయడంతో వేసిన వరి ససి ఎండిపోవడంతో రైతులు కన్నీరు పెట్టుకుని లబోదివో మంటున్నారు. బోర్లలో నీళ్లు రాకపోవడంతో వరి నారు ఎండతుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కనేకల్లు నీటిపారుదల శాఖ కార్యాలయం దగ్గరకొచ్చి కొద్దిగా నైనా నీరు వదలండి రైతులు అధికారులను ఎమ్మెల్యేలను కోరినట్లు రైతులు విన్నవించేయమని తెలిపారు. అధికారులు ప్రభుత్వం స్పందించి కొద్ది నీరు సాగునీరు వదిలితే వరి సాగు ప్రాణం పోసుకుంటుందని రైతులు చెబుతున్నారు లేనిపక్షంలో రైతన్న ఈసారి పంట కోల్పోవడం జరుగుతుందన్నారు. అధికారులు ఈసారి వర్షపాతం తక్కువగా ఉంటుందని హెచ్ ఎల్ జి ఆయకట్టు కింద వరి నాలుగు వేసుకోకూడదు అని ఆరుతడి పంటలు మాత్రమే వేసుకోవాలని పలుమార్లు రైతులకు సూచించారు అని అధికారులు చెబుతున్నారు. నీరు పుష్కలంగా ఉంటే రైతులకు తప్పకుండా ఆయకట్టకు నీరు వదులుతామని అధికారులు తెలిపారు ఈ కార్యక్రమంలో మండలంలో రైతులు పాల్గొన్నారు

విష్ణువర్ధన్ రెడ్డికి జాతీయ స్థాయిలో కీలక బాధ్యత

: హర్షం వ్యక్తం చేసిన చంద్రశేఖర్

మడకశిర ఆగస్టు 17 ప్రభాతవార్త

విష్ణు వర్ధన్ రెడ్డితో చంద్రశేఖర్

ఆంధ్రప్రదేశ్ బీజేపీకి చెందిన యువ నాయకుడు, పార్టీ వక్త ఎస్. విష్ణువర్ధన్ రెడ్డికి భారతీయ జనతా పార్టీ జాతీయ స్థాయిలో కీలక బాధ్యతలు అప్పగించడం చంద్రశేఖర్ హర్షం వ్యక్తం చేస్తూ రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోందని బీజేపీ నూతన జాతీయ కార్యవర్గంలో ఆయనకు ఆల్ సెల్స్ జాయింట్ కోఆర్డినేటర్‌గా బాధ్యతలు కేటాయించడం ద్వారా పార్టీ జాతీయ నాయకత్వం విష్ణువర్ధన్ రెడ్డిపై ఉంచిన నమ్మకాన్ని మరోసారి స్పష్టం చేసింది. రాష్ట్ర రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ, పార్టీ సిద్ధాంతాలను బలంగా వినిపించే నాయకుడిగా గుర్తింపు పొందిన విష్ణువర్ధన్ రెడ్డికి ఇప్పుడు జాతీయ స్థాయిలో పార్టీ అనుబంధ విభాగాల సమన్వయం వంటి కీలక బాధ్యత దక్కడం ఆయన రాజకీయ ప్రస్థానంలో మరో ముఖ్యమైన మలుపుగా చెప్పవచ్చు అని బిజేపి నాయకుడు సింగిల్ విండో డైరెక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. ఈ నియామకానికి సహకరించిన జాతీయ అధ్యక్షులు నితిన్ నవీన్ కి జాతీయ నాయకులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

జర్నలిస్టుల హక్కుల కోసం రాజీలేని పోరాటం

ఏపీయూడబ్ల్యూజే ఆవిర్భావ వేడుకలు

వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

హిందూపురం ఆగస్టు 17 ప్రభాతవార్త

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి, హక్కుల కోసం ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు రాజీలేని పోరాటాలు సాగిస్తోందని ఏపీయూడబ్ల్యూజే స్టేట్ కౌన్సిల్ మెంబర్, వార్త స్టాఫ్ రిపోర్టర్ జె.ప్రకాష్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రామాంజి పేర్కొన్నారు. సోమవారం హిందూపురంలో ఏపీయూడబ్ల్యూజే 70 ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా స్థానిక ప్రెస్ క్లబ్ నుంచి ర్యాలీగా బయలుదేరి రెవెన్యూ కార్యాలయం చేరుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ఏపీ ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ రూపొందించిన వినతిపత్రాన్ని స్థానిక రెవెన్యూ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు నాగరాజు, ప్రదీప్, చరణ్, గంగయ్య, జనార్దన్ రెడ్డి, నాగరాజు, చాంద్ బాషా మొదలగు వారు పాల్గొన్నారు.

ఉత్తమ సేవా అవార్డు గ్రహీత కానిస్టేబుల్ మధుసూదన్‌కు సన్మానం

కళ్యాణదుర్గం, ఆగస్టు 17 ప్రభాతవార్త

కానిస్టేబుల్ మధుసూదన్ ను సన్మానిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం టౌన్ పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న మధుసూదన్ విధి నిర్వహణలో నీతి, నిజాయితీతో పాటు ప్రజలకు అందిస్తున్న ఉత్తమ సేవలను గుర్తిస్తూ 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవా పథకం అవార్డును అందుకున్నారు. అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ చేతుల మీదుగా ఆగస్టు 15న ఈ అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా కళ్యాణదుర్గం పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్ మధుసూదన్‌ను వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ సంయుక్త కార్యదర్శి టైగర్ వన్నూరుస్వామి శాలువా కప్పి, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కళ్యాణదుర్గం మండల అధ్యక్షుడు జెన్నై సురేష్‌బాబు మాదిగతో పాటు పలువురు పాల్గొన్నారు.

ఘనంగా శంకరేశ్వర స్వామికి పూజలు

అగళి, ఆగస్టు 17 ప్రభాతవార్త

శ్రావణ సోమవారాన్ని పురస్కరించుకొని అగళి శంకరేశ్వరస్వామిని అభిషేకాలతో వివిధ రకాల పూలతో అలంకరించారు. శ్రావణ సోమవారం కావడంతో భక్తులు విశేష సంఖ్యలో ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు మహా మంగళ హారతి అనంతరం తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.

శంకరేశ్వర స్వామిని అలంకరించిన దృశ్యం

ఏపీడబ్ల్యూజే (APUWJ) యూనియన్ వర్కింగ్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం

జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందించిన యూనియన్ జర్నలిస్టులు

పుట్టపర్తి (వైద్యం) ఆగస్టు 17 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (తిశిగీజూరి) నియోజకవర్గ మండల శాఖ 2026 ఆగస్ట్ 17 వ తేదీన తిశిగీజూరి ప్లాటినం జూబ్లీ ఉత్సవాలు 70 వ వార్షికోత్సవ వేడుకలు ప్రారంభం అవుతున్న సందర్భంగా జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ కు వినతిపత్రం అందించిన యూనియన్ వర్కింగ్ జర్నలిస్టులు. శ్రీ సత్యసాయి జిల్లా సోమవారం జరిగే గ్రీవెన్స్ లో ఈరోజు రాష్ట్రంలో వర్కింగు జర్నలిస్టుల సమస్యల పరిష్కారం గురించి. జిల్లా కలెక్టర్ తో పలు విషయాలు చర్చించిన శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు పుల్లయ్య, ప్రధాన కార్యదర్శి బాబు, జె ఎస్ ఏ ఏ పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ (స్పోర్ట్స్), ప్రముఖ సింగర్ సుధాకర్ ఈ జర్నలిస్టు సమావేశంలో పాల్గొని జర్నలిస్టులకు ఎంతో సంతోషకరమైన ధైర్యం కల్పించే విధంగా ఎన్నో పాటలు పాడడం ఎంతో సంతోషకరమని ఈ సమావేశంలో పాల్గొన్న వర్కింగ్ జర్నలిస్టులు అందరూ పేర్కొన్నారు. అనంతరం శ్రీ సత్యసాయిజిల్లా ఈరోజు జరుగుతున్న గ్రీవెన్స్ లో జర్నలిస్టుల సమస్యల గురించి జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (తిశిగీజూరి) 1957 ఆగస్ట్ 17 వ తేదీన ఆవిర్భవించింది. 2026 ఆగస్ట్ 17 వ తేదీ నాటికి యూనియన్ ఆవిర్భవించి 69 ఏళ్ళు పూర్తి చేసుకుని 70 వ ఏట ప్రవేశిస్తున్నది. 2026 ఆగస్ట్ 17 వ తేదీ నుండి ఏడాది పొడవునా ప్లాటినం జూబ్లీ ఉత్సవాలు ఘనంగా నిర్వహించడానికి మా యూనియన్ రాష్ట్ర కార్యవర్గం నిర్ణయించింది. ప్లాటినం జూబ్లీ ఉత్సవాల ప్రారంభం సందర్భంగా మాయూనియన్ పోరాట సంప్రదాయాన్ని అనుసరించి వర్కింగు జర్నలిస్టుల ఈదిగువ పెండింగు సమస్యలు పరిష్కారం చేయాలని ఈ వినతిపత్రం ద్వారా కోరుతున్నాము. వర్కింగు జర్నలిస్టుల ప్రమాద బీమా పథకాన్ని వెంటనే పునరుద్ధరించాలి. రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్ట్ హెల్త్ స్కీమ్ (జూరిబీళీ) అమలులో నెట్ వర్క్ ఆస్పత్రులలో ఎదురవు తున్న ఇబ్బందుల వల్ల పలువురు జర్నలిస్టులు ఆరోగ్య ప్రయోజనాలు పొందలేక పోతున్నారు. ప్రభుత్వం నుండి బకాయిలు ఉన్నాయన్న పేరుతో నెట్ వర్క్ ఆస్పత్రులలో జూరిబీళీ కార్డును చాలా సందర్భాల్లో అనుమతించుట లేదు. కొన్ని ప్రాసెస్ లకు కూడా కార్డు వర్తించుట లేదు. ఇటువంటి లోటుపాట్లను సవరించి మరింత ప్రయోజనకరంగా తీర్చిదిద్దాలని కోరుతున్నాము. పథకం అమల్లో ఎదురవుతున్న రోజువారీ సమస్యల పరిష్కారానికి సమాచార శాఖ, ఎన్టీఆర్ హెల్త్ కేర్ ట్రస్ట్ జర్నలిస్టు సంఘాల ప్రతినిధులతో ఒక త్రైపాక్షిక పర్యవేక్షక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలనీ, తద్వారా జర్నలిస్టుల ఆరోగ్య భద్రతకు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము. జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇస్తామని కూటమి ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాము.కూటమి ప్రభుత్వం బాధ్యతలు చేపట్టి కూడా రెండేళ్లు పూర్తయ్యింది. జర్నలిస్టులు వృత్తి ద్వారా సమాజానికి చేసిన సేవలను, వారికి తగిన వేతనాలు గానీ, ఉద్యోగ విరమణ పింఛను గానీ లేని పరిస్థితులను,వారి వయసును దృష్టిలో ఉంచుకుని విశ్రాంత జీవితాన్ని గౌరవప్రదంగా గడపడానికి వీలుగా పలు రాష్ట్రాల్లో అమలు చేస్తున్న పాత్రికేయ పింఛను పథకాన్ని మన రాష్ట్రంలో కూడా ప్రారంభించాలని కోరుతున్నాము. జర్నలిస్టులపై పెరిగిపోతున్న భౌతిక దాడులు, బెదిరింపులు, దృష్టిలో ఉంచుకుని రాష్ట్రంలో జర్నలిస్టుల భద్రతకు ఒక ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని కోరుతున్నాము జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ కి వినతి పత్రం అందించిన వర్కింగ్ జర్నలిస్టులు ఈ కార్యక్రమంలో పుట్టపర్తి నియోజకవర్గం సంబంధించిన వివిధ పాత్రికేయ సీనియర్ జర్నలిస్టులు ఏపీడబ్ల్యూజే యూనియన్ వర్కింగ్ జర్నలిస్టులు అలాగే తదితర మీడియా మిత్రులు పాల్గొన్నారు.

నంది వాహనంపై విహరించిన వీరభద్రుడు

- భక్తిశ్రద్ధలతో కొనసాగిన దక్షయాగం, విశేష పూజలు - నేటి సాయంత్రం స్వామివారి నూతన రథోత్సవం



వైభవంగా జరుగుతున్న నంది వాహనోత్సవం

హోమం నిర్వహిస్తున్న దృశ్యం

ఉత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

30 లక్షల తో రథం

ఉరవకొండ, ఆగస్టు 17 ప్రభాతవార్త

ఉరవకొండ నియోజకవర్గంలోని విడపనకల్లు మండలం పాల్తూరు గ్రామంలో వెలసిన ఉండబండ వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వస్తిశ్రీ పరాభవనామ సంవత్సరం శ్రావణ సోమవారం వీరభద్రుడు నంది వాహనంపై విహరించారు. రంగు రంగుల పూలతో ప్రత్యేకంగా అలంకరించిన వీరభద్రస్వామి, భద్రకాళీ అమ్మవార్ల ఉత్సవమూర్తులను శోభాయమానంగా తీర్చిదిద్దిన నంది వాహనంపై కొలువుదీర్చిన అనంతరం మేళతాళాలు మంగళవాయిద్యాల నడుమ ఉత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్దఎత్తున హాజరయ్యారు. ఉదయం వీరభద్రస్వామి, భద్రకాళీ అమ్మవార్లకు విశేష అభిషేకార్చనలు, పుష్పార్చన, పరివార దేవతా హోమాలు, వీరభద్ర ప్రస్తాయం, సాయంత్రం నందికోల సేవ, దక్షయాగ కార్యక్రమాలు కొనసాగాయి. కాగా సాయంత్రం ఇదివరకే రథోత్సవం నిర్వహిస్తూ వస్తున్న ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్, బ్రహ్మోత్సవ కమిటీ సభ్యులు రుద్రప్ప, శశిధర్‌గౌడ్, వీరభద్ర ఆచారి, ఉత్సవ దాతలు కర్నాటక రాష్ట్రం బళ్లారికి చెందిన కీ.శే.కుదురికార్ పాల్తూరు కె.సి.బండెప్ప సతీమణి లక్ష్మిదేవమ్మ కుటుంబం కె.రుద్రప్ప, కె.లత, కె.రవి, కె.ప్రకాష్, కె.సుమ, కె.వీరభద్రప్ప, కె.పవిత్ర తదితరులు పాల్గొన్నారు. కాగా నేటి ఉదయం స్వామివార్ల కళ్యాణోత్సవం, సాయంత్రం 30 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా తయారు చేయించి స్వామివారి నూతన రథంతో బ్రహ్మ రథోత్సవం జరుగనుంది.

స్థానిక సంస్థల ఎన్నికలే మన లక్ష్యం

- వైకాపా నేత వేణురెడ్డి

కార్యక్రమంలో మాట్లాడుతున్న వేణురెడ్డి

లేపాక్షి, ఆగస్టు 17 ప్రభాతవార్త

త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నేత వేణురెడ్డి వైకాపా శ్రేణులకు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక ఫంక్షన్ హాల్‌లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల సర్వసభ్య సమావేశం జరిగింది. వైకాపా మండల కన్వీనర్ సయ్యద్ నిసార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వేణురెడ్డి మాట్లాడుతూ వైకాపా నాయకులు వివాదాల జోలికి వెళ్ళరాదన్నారు. ఐకమత్యంతో నాయకులు, కార్యకర్తలు స్థానిక సంస్థల ఎన్నికల్లో నిరంతరం అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలన్నారు. అభ్యర్థుల ఎంపిక కూడా స్థానిక నాయకులే ఎంపిక చేయాల్సి ఉంటుందన్నారు. గెలిచే అభ్యర్థులను ఎంపిక చేయాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ప్రతి పంచాయతీలోనూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపిపి ఆంజనరెడ్డి, రమేష్‌రెడ్డి, చలపతి, ప్రభాకర్‌గౌడ్, మాధవరెడ్డి, భాస్కర్‌రెడ్డిలతో పాటు మండల వైకాపా నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల నిరసన

గుత్తిలో కార్మికులు నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

గుత్తి, ఆగస్టు 17 ప్రభాతవార్త

గుత్తి పట్టణంలో మున్సిపల్ కార్మిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు నిరసన ర్యాలీ చేశారు. అనంతరం గాంధీ చౌక్ వద్ద మానవహారంగా ఏర్పడి ఆందోళన చేశారు. కార్మికులను పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కారుణ్య నియామకాలు చేపట్టాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్, నాయకులు సూర్యనారాయణ, రామాంజి, మహేష్, సుంకన్న, ఈశ్వరయ్య, హరి, అనురాధ, వెంకటేష్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

వర్షాభావ పరిస్థితులపై సమగ్ర ప్రణాళికతో రైతులను ఆదుకోవాలి

మొదటిపేజీ తరువాయి...ఆయనకు గొప్ప చరిత్ర ఉందన్నారు. ప్రస్తుతం తీవ్రమైన వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో రైతులు, ప్రజలు ప్రభుత్వ ఆపన్నహస్తం కోసం ఎదురు చూస్తున్నారన్నారు. వర్షాభావం కారణంగా తుంగభద్ర ప్రాజెక్టుకు కూడా సకాలంలో తగినంత నీరు చేరకపోవడంతో నారుమడులు వేసుకున్న రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని కనీసం ఆరుతడి పంటల సాగుకైనా నీటిని అందించే అవకాశా లను పరిశీలించాలని ప్రభుత్వాన్ని కోరారు. తద్వారా నష్టపోయిన రైతులకు కాస్త ఊరట కలిగించడంతో పశుగ్రాసం సమస్యనుకూడా అధిగమించేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. ప్రత్యామ్నాయ పంటల సాగుకు అనువైన విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచాలని, వర్షాభావం వల్ల పంటలు సాగు చేయలేని పరిస్థితుల్లో రైతులకు తగిన ప్రత్యామ్నాయాలను సూచించాలని కోరారు. అదే సమయంలో రానున్న రోజుల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టడంతోపాటు, పశువులకు అవసరమైన పశుగ్రాసాన్ని అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వం సమగ్ర ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు.

వర్కింగ్ జర్నలిస్టుల సమస్యల పరిష్కరించాలని తహసిల్దార్ కు వినతి

అమరాపురం ఆగస్టు 17 ప్రభాతవార్త

వినతి అందిస్తున్న దృశ్యం

ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఆదేశాల మేరకు వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అమరాపురం తహసిల్దార్ బి. హనుమంతుకు అమరాపురం మండల వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షుడు శివాచారి, సీనియర్ పాత్రికేయుడు బి. తిమ్మప్ప, ప్రధానకార్యదర్శి సిద్దేశ్ గౌరవ సలహాదారు జగన్నాథ్, సహ కార్యదర్శి విద్యాసాగర్, కార్యవర్గ సభ్యులు పీజే తిప్పేస్వామి, నరసింహమూర్తి లు సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. వర్కింగు జర్నలిస్టుల ప్రమాద బీమా పథకాన్ని వెంటనే పునరుద్ధరించాలి. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని, 2018-19 లో ఎన్నికల ముందు ప్రకటించిన హౌసింగ్ పథకం ఆచరణలో అమలుకు నోచుకోలేదు. అ

అమరులైన పోలీసు సిబ్బంది కుటుంబాలకు సంక్షేమంపై సమీక్ష సమావేశం

అమరులైన పోలీసు సిబ్బంది కుటుంబాలతో సమీక్ష సమావేశం నిర్వహించిన కమాండెంట్ ప్రభుకుమార్

బుక్కరాయసముద్రం ఆగష్టు 17 ప్రభాతవార్త

మండలంలోని జంతులూరు గ్రామం సమీపంలో ఉన్న 14వ బెటాలియన్ లో ఎపి స్పెషల్ పోలీస్ ఆఫీసర్స్,కానిస్టేబుల్స్ విధులు నిర్వహిస్తూ ప్రమాధాలు,ఆనారోగ్యం, తదితర కారణాలతో మృతిచెందిన పోలీసు అధికారులు,సిబ్బంది కుటుంబాలకు రావాల్సిన ఫ్యామిలి బెనిఫిట్స్,సంక్షేమ ప్రయోజనాల పై కమాండెంట్ ప్రభుకుమార్ సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఎపి డీజీపీ హరీష్ కుమార్ గుప్తా జారీ చేసిన మెమో ఆధారంగా సమీక్ష సమావేశం నిర్వహించారు.మృతి చెందిన పోలీసుకుటంభ సభ్యలతో మాట్లడి వారకి అందాల్సిన ఫ్యామిలీ ఫెన్షన్ ఇతర ఆర్థిక ప్రయోజనాలు,సంక్షేమ పథకాలు తదితర అంశాల పై సమీక్షించారు.ఈ కార్యక్రమంలో అడిసినల్ కమాండెంట్ కేశవరెడ్డి,ఏవో విజయలక్ష్మి,లైజనింగ్ ఆఫీసర్ ఆర్ ఎస్ఐ నవీన్‌కుమార్,పోలీసు ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పెద్దయ్య,తదితరులు పాల్గొన్నారు.

రహదారి ఆక్రమించిన వారిపై చర్య తీసుకోండి

మచ్చా అక్కుల రెడ్డి ఫైల్ ఫోటో

రాప్తాడు ఆగస్టు 16 ప్రభాతవార్త

రహదారి ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని లింగంపల్లి గ్రామానికి మచ్చా అక్కుల రెడ్డి సోమవారం జిల్లా కలెక్టర్ కి అర్జీ అందజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బొమ్మేపర్తి గ్రామ పంచాయతీ, లింగనపల్లి గ్రామ పరిధిలోని లేఅవుట్ ప్రకారం సూరం సుకన్య ఇంటి వద్ద నుండి పల్లె.సూర్యనారాయణ రెడ్డి దొడ్డి వరకు 20 అడుగుల వెడల్పు గల కామన్ రహదారి ఉంది. ఈ రహదారి ద్వారా మాకు మరియు ఇతర ప్లాట్ల యజమానులకు రాకపోకల హక్కు ఉంది.అయితే, ప్లాట్ నెం. 7 యజమాని మచ్చా రాజవర్ధన్ రెడ్డి తన ప్లాట్‌తో పాటు దానికి ఆనుకుని ఉన్న 20 అడుగుల కామన్ రహదారిని కూడా అక్రమంగా ఆక్రమించి, నాకు మరియు ఇతరులకు రాకపోకలు లేకుండా అడ్డుకున్నారు. ఆయన ప్లాట్‌కు ఉత్తర దిశలో మరో రహదారి ఉన్నప్పటికీ, కామన్ రహదారిని కూడా ఆక్రమించడం వల్ల నాకు నా స్థలానికి వెళ్లే మార్గం పూర్తిగా మూసుకుపోయింది అన్నారు. సంబంధిత రెవెన్యూ అధికారులు మరియు సర్వేయర్‌తో స్థల పరిశీలన నిర్వహించి, లేఅవుట్ మరియు రెవెన్యూ రికార్డుల ప్రకారం ఉన్న 20 అడుగుల కామన్ రహదారిని గుర్తించి, మచ్చా. రాజవర్ధన్ రెడ్డి చేసిన అక్రమ ఆక్రమణను వెంటనే తొలగించి, రహదారిని యథాతథ స్థితికి పునరుద్ధరించి నాకు చట్టబద్ధమైన రాకపోకల హక్కు కల్పించాలన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోనే సుపరిపాలన సాధ్యం

హంపాపురం లో ఇంటింటా తెలుగుదేశం

ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమం దృశ్యం

రాప్తాడు ఆగస్టు 16 ప్రభాతవార్త

రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే చంద్రబాబునాయుడు , నియోజకవర్గ అభివృద్ధి చెందాలంటే పరిటాల సునీత తోనే సాధ్యమని హంపాపురం టిడిపి నాయకులు పేర్కొన్నారు సోమవారం మండల పరిధిలోని హంపాపురం గ్రామంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ,ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సుపరిపాలన సంక్షేమ కార్యక్రమాన్ని కరపత్రాల ద్వారా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ అందిస్తున్న పథకాలను ప్రజలకు వివరించారు. యువ నాయకుడు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కృషితో అనేక పెట్టుబడులు రాష్ట్రానికి వస్తున్నాయని , అలాగే ఎమ్మెల్యే పరిటాల సునీత వల్ల నియోజకవర్గం అభివృద్ధి వైపు దూసుకు వెళ్తుంది అన్నారు, అలాగే మండల అభివృద్ధికి కోసం మండల ఇంచార్జ్ ధర్మవరపు మురళి ఎంతో కృషి చేస్తున్నారన్నారు ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ రాము, ప్రతాప్, సీతారాముడు, యోగేంద్ర, ఫీల్డ్ అసిస్టెంట్ మధు, భరత్ మరియు గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

3వ విడత అడ్మిషన్ కౌన్సిలింగ్

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 17 ప్రభాతవార్త

అనంతపురము జిల్లా నందలి ప్రభుత్వ ఐ.టి.ఐ (బాయ్స్), (గర్ల్స్), మిగతా ప్రభుత్వ, ప్రైవేటు ఐ.టి.ఐలు జిల్లాలో 2026-27గాను మిగిలిన సీట్స్ కొరకు మూడవ విడత అడ్మిషన్ కౌన్సిలింగ్ తేది పొడిగించడం జరిగినదని ప్రిన్సిపాల్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఆన్లైన్ నందు రిజిస్టర్ చేసుకున్న అప్లికేషన్స్, ఒరిజినల్ సర్టిఫికేట్లను ప్రభుత్వ ఐ.టి.ఐ (బాయ్స్)లో ఈ నెల 19లోపు వెరిఫికేషన్ చేయించుకోవాలన్నారు. 15 -08-2026 తేదీ నుండి పైన తెలిపిన వెబ్సైట్ నందు అప్లికేషన్స్ రిజిష్టర్ చేసుకోవలసిందిగా రాయపు రెడ్డి జిల్లా ఐటిఐ కన్వీనర్/ ప్రిన్సిపాల్ తెలియజేశారు. ఇతర వివరాలకు ట్రైనింగ్ క్లర్క్ సెల్ నెంబర్ నంబర్స్: 1)9100598631 2)9703231501 లో సంప్రదించాలని సూచించారు.

ఆత్మహత్య చేసుకోబోయే యువకుణ్ణి కాపాడిన పోలీసులు..

అనంతపురం క్రైమ్ ఆగస్టు 17 ప్రభాతవార్త

కుటుంబ కలహాల కారణంగా ఓ యువకుడు బలవన్మరణానికి పాల్పడే సమయంలో పోలీసులు చాకచక్యంగా అతని ప్రాణాలను కాపాడారు. మంజుల అనే యువతి తన భర్త రాజుపై దిశ పోలీసులకు ఫిర్యాదు చేసింది. అయితే ఈ వ్యవహారంలో జీవితంపై విరక్తి చెందిన రాజు ఆత్మహత్య చేసుకునేందుకు నగరంలోని రైల్వే ట్రాక్ పై చేరుకున్నాడు. ఇది విషయాన్ని తన భార్యకు వీడియో తీసి సందేశం పంపాడు. తను ఆత్మహత్య చేసుకోబోతున్నానని చివరిసారిగా తన పిల్లలను చూడాలని అందులో పేర్కొన్నాడు. అయితే ఈ విషయాన్ని వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగా వెంటనే స్పందించిన మహిళా పోలీస్ స్టేషన్ సిఐ రమేష్ స్పందించారు. టవర్ లొకేషన్ చూసి అత్యంత వేగంగా అక్కడికి వెళ్లి వెళ్లినంత సేపు ఫోన్లో మాట్లాడుతూ బాధితుడిని కాపాడారు. వెంటనే రంగంలోకి దిగిన సీఐ తన సిబ్బందితో బాధితునికి ఫోన్లోనే మాట్లాడుతూ ఘటనా స్థలానికి చేరుకున్నారు. తీరా రైల్వే వచ్చే సమయానికల్లా ఆ యువకుడి ప్రాణాలను కాపాడగలిగారు. కూర్చుని మాట్లాడుకుంటే ఎంతటి పెద్ద సమస్య అయినా పరిష్కరించుకోవచ్చని హితవు పలికారు. ఇలాంటి ఆలోచనలు మానుకోవాలని కౌన్సిలింగ్ ఇచ్చారు.

రాజును కాపాడిన మహిళా పోలీస్ స్టేషన్ సిఐ రమేష్, సిబ్బంది

దళితుల సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 19-21 జీపు యాత్రలు

- ఆగస్టు 24న చలో కలెక్టరేట్ మహాధర్నా

జీపు జాత యాత్రల పోస్టర్లను విడుదల చేస్తున్న నాయకులు

అనంతపురం, ఆగస్టు 17 ప్రభాతవార్త బ్యూరో

కెవిపిఎస్-ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సీఎం కృష్ణమూర్తి, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు జి.వెంకటేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎరినాగప్ప, కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు నాగేంద్ర, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు చంద్రమోళి పాల్గొన్నారు. కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ.నల్లప్ప మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్రం వచ్చి 80వ సంవత్సరంలోకి అడుగుపెట్టినా గ్రామీణ ప్రాంతాల్లో తరతరాలుగా కొనసాగుతున్న కుల వివక్ష, సామాజిక అసమానతలు పూర్తిగా తొలగిపోలేదన్నారు. ఒకవైపు దేశం అభివృద్ధి చెందుతోందని, వికసిత్ భారత్, విజన్ 2047 వంటి నినాదాలు వినిపిస్తున్నాయని, మరోవైపు దళిత కాలనీల్లో కనీస మౌలిక వసతులు కూడా లేకపోవడం దురదృష్టకరమన్నారు. 22 మండలాలు 80 గ్రామాల్లో సమస్యల అధ్యయనం గత నెల రోజులుగా జిల్లాలోని 22 మండలాల్లో 80 గ్రామాల దళిత కాలనీలను కెవిపిఎస్, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ప్రతినిధులు సందర్శించి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారని తెలిపారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం జిల్లాలో 577 గ్రామాల్లో 745 దళిత కాలనీలు ఉన్నాయని, దళిత జనాభా సుమారు 3.34 లక్షలు అని పేర్కొన్నారు. ఈ సమస్యలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి ఆగస్టు 19, 20, 21 తేదీల్లో సామాజిక శంఖారావం చైతన్య జీపు యాత్రలు నిర్వహిస్తున్నామని ఓ.నల్లప్ప తెలిపారు. జిల్లాలోని దళితులు, పేదలు, వ్యవసాయ కార్మికులు, మహిళలు, యువత, ప్రజాస్వామ్యవాదులు, సామాజిక న్యాయాన్ని కోరుకునే సంస్థలు, వ్యక్తులు ఈ యాత్రల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఆత్మగౌరవం, సమానత్వం, కుల నిర్మూలన కోసం జరిగే ఈ సామాజిక శంఖారావం, ఈనెల 24 న జరిగే ఛలో కలెక్టరేట్ కార్యక్రమాలను జయప్రదం చేయాలి" పిలుపునిచ్చాయి.

జిల్లా నిరుద్యోగులతో జిందాల్ ఆటలు

- తొలగించిన సిబ్బందిని విధుల్లోకి తీసుకోవాలి

- గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేసిన సాకే చంద్రశేఖర్

గ్రీవెన్స్‌లో వినతిపత్రం అందిస్తున్న వైసిపి యువజన విభాగం జిల్లా అధ్యక్షులు సాకే చంద్రశేఖర్

అనంతపురం సిటీ, ఆగస్టు 17 ప్రభాతవార్త

జిందాల్ కంపెనీ చేపడుతున్న నీటి సరఫరా ప్రాజెక్టులో గతంలో పని చేస్తున్న ఉద్యోగులను తొలగించి వారి పొట్ట కొట్టారని వైసిపి యువజన విభాగం జిల్లా అధ్యక్షులు సాకే చంద్రశేఖర్ విమర్శించారు. జిందాల్ కంపెనీలో పని చేస్తున్న సిబ్బందిని తొలగించడంపై కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ఆయన గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు. తొలగించిన సిబ్బందిని విధుల్లోకి తీసుకోవాలని, ప్రైవేట్ సంస్థల్లో స్థానికులకు 70 శాతం ఉపాధి అవకాశాలు కల్పించాలని, సబ్ కాంట్రాక్టు పనులను స్థానికులకే ఇవ్వాలని ఆయన ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా రూ.1200 కోట్లతో చేపడుతున్న అమృత్ 2.0 నీటి సరఫరా ప్రాజెక్టులను గతంలో మెగా కంపెనీ నిర్వహించేదన్నారు. వైసిపి హయాంలో నాడు జరిగిన పనులలో మెగా కంపెనీ 50 శాతం వరకు స్థానికులకే ఉపాధి అవకాశాలు కల్పిస్తూ 60 శాతం పనులను పూర్తి చేసిందన్నారు. అయితే గత ఎన్నికలలో ప్రభుత్వం మారిన నేపథ్యంలో మెగా కంపెనీ చేపడుతున్న పనులను జిందాల్ కంపెనీకి ఫిబ్రవరి, మార్చి నెలలో కాంట్రాక్టును అప్పగించడంతో మెగా కంపెనీలో పని చేస్తున్న స్థానిక ఉద్యోగులు ఉన్నఫలంగా తొలగించడంతో వారంతా నిరుద్యోగులుగామారిపోయారన్నారు. స్తానికులను తొలగించి జిందాల్ కంపెనీ తమిళనాడు వాసులతోపాటు నార్త్ ఇండియన్స్‌కు ప్రాధాన్యత కల్పించారన్నారు. దీంతో అక్కడ పని చేస్తున్న ఉద్యోగులు, సిబ్బంది కుటుంబ పోషణకు ఉపాధి అవకాశాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బహుళార్థక కంపెనీలు చేపట్టే పనులలో స్థానికులకే 70 శాతం ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. అదే విధంగా స్థానికులకే సబ్ కాంటాక్ట్ ఇవ్వడంతోపాటు కూలీలను కూడా స్థానికులనే తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదే విధంగా మౌలిక సదుపాయాలకు విఘాతం కలిగిస్తూ వ్యవసాయ భూములను ఆటంకం కల్పిస్తూ కొనసాగే పనుల వల్ల జరిగే నష్టాన్ని వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా బిటెక్, డిప్లమో, ఐటిఐ వంటి సాంకేతిక విభాగాల్లో అర్హత సాధించిన వారికి తగిన శిక్షణ ఇచ్చి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షులు దాదాఖలందర్, జిల్లాప్రధాన కార్యదర్శి మణి రాయల్, నగర ఉపాధ్యక్షులు వినత్, ఉదయ్, జనరల్ సెక్రెటరీ మసూద్‌లతోపాటు హర్షద్, షేక్షా, అనిల్, విఘ్నేష్ పాల్గొన్నారు.

రాయలసీమలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలి..

ఉద్యమ బాట పట్టిన బార్ అసోసియేషన్..

అనంతపురం క్రైమ్ ఆగస్టు 17 ప్రభాతవార్త

రాయలసీమలో హైకోర్టు బెంచ్ ను ఏర్పాటు చేయాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు సోమవారం జిల్లా కోర్టు ఆవరణంలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులంతా కలిసి ఐక్యంగా ఉద్యమ బాట చేపట్టారు. సోమవారం తమ విధులను బహిష్కరించి ఉద్యమించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన మేరకు రాయలసీమలో హైకోర్టు బెంచ్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో వీరంతా కలిసి ఉద్యమాన్ని ప్రారంభించారు. కోర్టు ఆవరణంలో ర్యాలీగా వెళుతూ ఇచ్చిన హామీని నెరవేర్చడంలో విఫలమైన ప్రభుత్వ అసమర్థపై నిలదీశారు. కుటుంబ ప్రభుత్వం రాయలసీమ ప్రాంతానికి తీరని అన్యాయం చేస్తుందని విమర్శించారు. సీమలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేసే వరకు తమ ఉద్యమాన్ని ఆపమని స్పష్టం చేశారు.

నిరసన వ్యక్తం చేస్తున్న న్యాయ వాదులు

ఆర్య కటికల సమస్యల పరిష్కారానికి సంఘటితంగా పని చేద్దాం

నూతన ఆర్య కటిక సంఘం నేతలు

అనంతపురం సిటీ, ఆగస్టు 17 ప్రభాతవార్త

ఆర్య కటికల సమస్యల పరిష్కారానికి సంఘటితంగా కలిసి పని చేద్దామని ఆర్య కటిక రాష్ట్ర అధ్యక్షులు సాయిప్రసాద్ పిలుపునిచ్చారు. అఖిల భారత ఆర్య కటిక సంఘం నూతన కార్యవర్గాన్ని నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన రాష్ట్ర అధ్యక్షులుగా సాయి ప్రసాద్, ఉపాధ్యక్షులుగా రవికుమార్, దివాంజిరావు, శివకుమార్, బాలాజీరావు, నర్సీ జీరావు, నాగేశ్వరరావు, రమణ, వెంకటేష్, వేణుగోపాల్, ప్రకాష్‌లను ఎన్నుకున్నారు. అదే వవిధంగా ప్రధాన కార్యదర్శిగారాజారామ్మోహన్‌రావు, కార్యదర్శిగా సురేష్, కోశాధికారిగా కృష్ణజి రావులను నియమించారు. ఈ సందర్భంగా అదే విధంగా అనంతపురం జిల్లా అధ్యక్షులుగా బాబ్జీ రావుని,నగరాధ్యక్షునిగా విజయ్‌కుమార్‌ను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ.. సంఘం అభివృద్ధి, ఆర్య కటిక కులస్తుల సంక్షేమం, ఐక్యత, హక్కుల పరిరక్షణే ప్రధాన లక్ష్యంగా నూతన కార్యవర్గం పని చేస్తుందని పేర్కొన్నారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు సంఘాన్ని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన సూచించారు. ఆర్య కటిక సమాజంలో విద్య, ఉపాధి, ఆర్థిక అభివృద్ధి, సంక్షేమ పథకాలతోపాటు, ఇతర సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు ఆర్య కటిక నేతలు పాల్గొన్నారు.

ఏఎస్ఓ పోస్టు భర్తీలో నిర్లక్ష్యం...!

మొదటిపేజీ తరువాయి... పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండు ఇంగ్లీష్ అసిస్టెంట్ పోస్టులు ఉన్నాయి. అందులో తలారి శ్రీనివాసులు ఒకరు. అయితే గత ఏడాది వేసవి సెలవుల్లో జరిగిన టీచర్ల బదిలీల్లో తన ఎనిమిదేళ్ల సర్వీసు మరో ఒక ఏడాదిలో పూర్తి అవుతుందని, తర్వాత జరిగే బదిలీల్లో కచ్చితంగా బదిలీ కావాల్సి వస్తుందని, తాను ఎలాగైనా తిరిగి ఇదే పాఠశాలలో మరో 8 ఏళ్లు పనిచేసేలా పథకం ప్రకారంగా ప్లాన్ వేశారు. తర్వాత ఎనిమిదేళ్లు ఈ పాఠశాలలోనే ఉంటే మళ్లీ 8 ఏళ్ల సర్వీసు తర్వాత జరిగే బదిలీల్లో పదవీ విరమణ కావచ్చు అని, లేదా ఇంకా సర్వీసు ఉంటే హైస్కూల్ హెచ్ఎంగా పదోన్నతి పొంది అప్పుడు మరొక పాఠశాలకు వెళ్ళవచ్చు అని పకడ్బందీగా ప్లాన్ వేశారు. అప్పుడు తన ప్లాను ప్రకారంగా పలువురు ప్రజాప్రతినిధులు వద్దకు వెళ్లి వారిని కూడా పక్కదారి పట్టించి అప్పటికి ఖాళీగా ఉన్న ఏఎస్ఓ పోస్టులోకి రావడానికి అధికారులపై ఒత్తిడి చేయించారు. ఆయన ఏ ఎస్ ఓ పోస్టుకు అనర్హులని అప్పటి డీఈఓ ప్రసాద్ బాబు అప్పుడు ఆ పోస్టును భర్తీ చేయకుండా కొన్ని రోజులు ఫైల్ ను పక్కన పెట్టారు. అయితే ఒత్తిళ్లు ఎక్కువ కావడంతో వాటిని ఆయన తట్టుకోలేక అతను ఆ పోస్టుకు అనర్హులని తెలిసి కూడా అతనికి ఏఎస్ఓగా నియామక ఉత్తర్వులు ఇచ్చారు. ఇలా అతను ఆ పోస్టులోకి అడ్డుగోలుగా వచ్చిన విషయం విద్యాశాఖ అధికారులతో పాటు ఉపాధ్యాయ సంఘాల నాయకులకు, టీచర్లు అందరికీ తెలుసు. ఆ పోస్టులోకి వచ్చిన కొన్ని నెలల తర్వాత తాను ఏ పాఠశాల నుంచి అయితే ఏఎస్ఓ పోస్టులోకి వచ్చారో ఆ పాఠశాలలో ఆ పోస్టు ఖాళీగానే ఉంది. తిరిగి తన ప్లాను ప్రకారంగా అదే పాఠశాలలో పోస్టింగ్ తెచ్చుకోవడానికి తనకు ఆరోగ్యం బాగాలేదని కారణాలు చూపుతూ ఏఎస్ఓ పోస్టుకు రాజీనామా చేశారు. అప్పుడు జిల్లా విద్యాశాఖ అధికారి కూడా అతను ఏ పాఠశాల నుంచి వచ్చారో అదే పాఠశాలలో పోస్టింగ్ ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అతను ఆ పోస్టు నుండి ఈ ఏడాది మే 13న రిలీవ్ అయ్యి జాయిన్ అయ్యారు. ఏఎస్ఓ పోస్టులోకి కొత్తవాళ్లు వచ్చేంతవరకు అతనికి తాత్కాలికంగా ఆ పోస్టు ఇన్ ఛార్జ్ బాధ్యతలు అప్పగించారు. అయితే అతను ప్రస్తుతం పాఠశాలకు వెళ్లకుండా జిల్లా విద్యాశాఖ కార్యాలయంలోనే కొనసాగేందుకు చేస్తున్నారు. అందులో భాగంగా ఆయన పనిచేస్తున్న వెంకటాంపల్లి జెడ్పీహెచ్ఎస్ లో రెండు ఇంగ్లీష్ అసిస్టెంట్ పోస్టులు భర్తీ అయ్యాయి. ప్రస్తుతం అక్కడ ఎలాంటి ఖాళీలు లేవు. అని అతను ఇన్ ఛార్జ్ ఏఎస్ఓ గా కొనసాగేందుకు ఆయన స్థానంలో ఒక అకాడమిక్ ఇన్స్పక్టర్ ను అలాట్మెంట్ చేసేలా విద్యాశాఖ ఉన్నతాధికారులకు తప్పుడు రిపోర్టు పంపించడంతో ఉన్నతాధికారులు ఆ పాఠశాలకు ఒక ఇంగ్లీష్ సబ్జెక్టు అకాడమిక్ ఇన్స్పక్టర్ పోస్టును అలాట్మెంట్ చేశారు. దీనిని బట్టి చూస్తే ఆయన తన స్వార్థం కోసం ఉన్నతాధికారులను ఈ విధంగా తప్పదో పట్టిస్తున్నారో స్పష్టంగా అర్థం అవుతుంది.

ఏఎస్ఓ పోస్టుకు పలు దరఖాస్తులు:

ఈ ఏడాది మే 13 నుండి ఖాళీగా ఉన్న ఏఎస్ఓ పోస్టుకు పలువురు టీచర్లు దరఖాస్తులు చేసుకున్నారు. గత డీఈఓ ఆ పోస్టును భర్తీ చేయడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ... పలు కారణాల వలన ఉన్నఫలంగా విడతలవారీగా మే 23 నుండి ఆగస్టు 15 వరకు సెలవు పెట్టడం జరిగింది. దీంతో ఆ ఫైలు అక్కడితో ఆగిపోయింది. తాజాగా డీఈఓ (ఎఫ్ఎసి) గా డైట్ సీనియర్ లెక్చరర్ డాక్టర్ ఎన్.అయూబ్ హుస్సేన్ ను నియామిస్తూ రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన జాయిన్ అయ్యి దాదాపు రెండు వారాలకు పైగా అవుతుంది. కనీసం ఇప్పటికైనా డీఈఓ ఏఎస్ఓ పోస్టును నిబంధనల ప్రకారంగా భర్తీ చేయడానికి చర్యలు తీసుకుంటారా? లేదా? అన్నది ఉపాధ్యాయ సంఘాల నాయకులు, టీచర్లు ఉత్కంఠంగా ఎదురు చూస్తున్నారు. ఈ విషయంపై వివరణ అడగడానికి డీఈఓ కు ఫోన్ చేస్తే స్పందించలేదు

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

శింగనమల, ఆగస్టు 17 ప్రభాతవార్త

ఏపియు డబ్ల్యుజే జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం

వర్కింగ్ జర్నలిస్టుల పెండింగ్ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఏపియుడబ్ల్యూజే నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ఏపియు డబ్ల్యూజె 70వ వార్షికోత్సవ వేడుకలు మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏపియుడబ్ల్యూజే జెండాను ఆవిష్కరించి ఘనంగా ప్రారంభించారు. అనంతరం తహశీల్దారు శేషారెడ్డికి నిబంధనలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జర్నలిస్టు ప్రమాద భీమా పథకాన్ని పునరుద్ధరించాలని, వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీంలో ఏర్పడ్డ సమస్యను పరిష్కరించాలని కోరారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను కేటాయించడంతోపాటు పక్క గృహాలను మంజూరు చేయాలని, పాత్రికేయులపింఛన్ పథకం వివిధ రాష్ట్రాల్లో అమలు అవుతున్నందున మన రాష్ట్రంలో కూడా అమలు చేయాలని,జర్నలిస్టుల భద్రతకు ప్రత్యేకచట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపియుడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఎం.బాలరంగారెడ్డి, నియోజకవర్గ అధ్యక్షులు నాగేశ్వరరావు, సంయుక్త కార్యదర్శి ఎల్.చంద్రమోహన్, గ్రామస్తులు సి.వెంకటేష్, ఆంజినేయులు, కోయగూర పెద్దన్న, నాగలాపురంవేష, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

శింగనమల తహశీల్దారు శేషారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న జర్నలిస్టులు

ఘనంగా ఏపియుడబ్ల్యూజే ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ఏపియుడబ్ల్యూజే ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 17 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ (ఏపియుడబ్ల్యూజే) 70వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం ఉదయం అనంతపురం ప్రెస్ క్లబ్ వద్ద ఘనంగా జరిగాయి. యూనియన్ జిల్లా అధ్యక్షుడు పయ్యావుల ప్రవీణ్ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ప్రధాన కార్యదర్శి షేక్ మహమ్మద్ అయుఫ్‌తో కలిసి కేక్ కట్ చేశారు. మీరు మాట్లాడుతూ..70 సంవత్సరాలలో యూనియన్ సాధించిన విజయాలు, యూనియన్ చేపడుతున్న కార్యక్రమాలను వక్తలు వివరించారు. రద్దయిన వర్కింగ్ జర్నలిస్టుల చట్టాలను పునరుద్ధరించాలి. నూతన వేతన మండలిని ఏర్పాటు చేయాలి. పాత్రికేయులపై దాడులను అరికట్టేందుకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలి. పారదర్శకమైన ప్రభుత్వ గుర్తింపు విధానం, సమగ్ర ఆరోగ్య రక్షణ, ప్రమాద బీమా, సంక్షేమ నిధి, పింఛను, అర్హులందరికీ ఇళ్ల స్థలాలు సాధించాలి. మహిళా పాత్రికేయులకు సురక్షితమైన, సమానమైన పని వాతావరణాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం పాత్రికేయులకు ఇంటి స్థలాలు హెల్త్ కార్డులు పెన్షన్లు ప్రమాద బీమా పాలసీలపై జాయింట్ కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐజేయూ సభ్యులు సనప రామకృష్ణ, ఐజేయు మాజీ సభ్యులు మార్కాండేయులు, జిల్లా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పూలశెట్టి చలపతి, జిల్లా ఉపాధ్యక్షులు లోకరాజు, జిల్లా సంయుక్త కార్యదర్శి ప్రదీప్ రెడ్డి, జిల్లా ట్రెజరర్ చౌడప్ప, రెడ్డి, కార్యవర్గ సభ్యులు భూమి రెడ్డి, మల్లేష్, మల్లికార్జున, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావంపై అసెంబ్లీలో చర్చించాలి

- వైఎస్ఆర్‌సిపి రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మన శ్రీరామిరెడ్డి

పత్రికా సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్ఆర్‌సిపి రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మన శ్రీరామిరెడ్డి

శింగనమల, ఆగస్టు 17 ప్రభాతవార్త

రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంతో రైతులు ఎదుర్కొంటున్న తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు, వర్షా

మడకశిరకు 12,500ఇళ్లు మంజూరు చేయండి

- మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు

మడకశిర టౌన్, ఆగస్టు 17 ప్రభాతవార్త.

రాష్ట్ర గృహనిర్మాణశాఖ ప్రత్యేక కార్యదర్శి, హౌసింగ్ కార్పొరేషన్ ఎం.డీ కొర్లపాటి హెప్సిబారాణి ని వారి కార్యాలయంలో మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు,శ్రీసత్యసాయిజిల్లా టీడీపీ అధ్యక్షులు ఎం.ఎస్.రాజు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. మడకశిర నియోజకవర్గంలో పేదవారికి సొంతింటి సమస్యలపై హెప్సిబారాణి కు వినతిపత్రం అందించారు. 2024 ఎన్నికల సమయంలో నియోజకవర్గవ్యాప్తంగా 15వేల ప్రభుత్వ ఇళ్లు ఇస్తామని ప్రజలకు హామీ ఇచ్చామని, ముఖ్యమంత్రి చంద్రబాబుగారు మడకశిర నియోజకవర్గం

రాష్ట్ర గృహనిర్మాణశాఖ ప్రత్యేక కార్యదర్శి హెప్సిబారాణి కి ఎం.ఎస్.రాజు వినతి పత్రాన్ని అందజేస్తున్న దృశ్యం

కె.గుండుమల గ్రామానికి విచ్చేసిన సమయంలో కూడా పేదలకు ప్రభుత్వ ఇళ్లు మంజూరుచేస్తామని ఇచ్చిన హామీని గుర్తు చేశారు. నియోజకవర్గంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా ప్రస్తుతం పేదవారికి సొంత ఇళ్లు అందించేందుకు 12,500ఇళ్లను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు హెప్సిబారాణి కు వినతిపత్రం అందించారు. ఎం.ఎస్.రాజు వినతిపత్రం తీసుకున్న హెప్సిబారాణి తగు చర్యలు తీసుకుంటామని, అర్హత ఉన్న ప్రతి పేదవారికి సొంతిల్లు అందించేందుకు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు అన్నారు.

కళ్యాణదుర్గం సబ్ రిజిస్టర్ పై చర్యలు తీసుకోవాలి

మాట్లాడుతున్న బాధితులు

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 17 ప్రభాతవార్త

జిల్లాలోని కళ్యాణదుర్గం సబ్ రిజిస్టర్ అమిలినేని రామ్మోహన్ అవినీతి అక్రమాల గురించి, రిజిస్ట్రేషన్ శాఖ ప్రభుత్వ నియమ, నిబంధనలు పాటించకుండా తప్పుదోవ పట్టించడం పట్ల ఫిర్యాదు సోమవారం జిల్లా రిజిస్టర్ శ్రీనివాసులకు జీవీఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు శివశంకర్ నాయక్, మల్లికార్జున నాయక్ కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.... బ్రహ్మసముద్రం మండలం వెస్ట్ కోడిపల్లి గ్రామానికి చెందిన ఒక రైతుకు చెందిన భూమిని వారి కుటుంబ సభ్యులు ఇక్కడ ఎవరు లేకపోవడంతో ఆ భూమిని కొట్టేయాలని ఉద్దేశంతో వేరే రైతుల పేర్ల మీద రిజిస్ట్రేషన్ చేయడం ఈ రిజిస్ట్రేషన్లు పెద్ద ఎత్తున పత్రికల్లో రావడంతో రాత్రికి రాత్రి రద్దు చేయడం జరిగింది. వెస్ట్ కోడిపల్లి గ్రామానికి చెందిన ఈ భూమి కళ్యాణ్‌దుర్గం సబ్ రిజిస్టర్ అమిలినేని రామ్మోహన్ రిజిస్ట్రేషన్ చేసే సమయంలో అన్ని పరిశీలించే చేసి ఉంటారు ఇదినిజమైన భూమి కాబట్టి ఆయన రిజిస్ట్రేషన్ చేశారు మరి రాత్రికిరాత్రు హుటాహుటిన ఈ రిజిస్ట్రేషన్ ను రద్దుచేయాల్సిన అవసరం ఏమి వచ్చింది (ఇది నకిలీ డాక్యుమెంట్లతో చేసిన రిజిస్ట్రేషన్ కాబట్టి తన ఉద్యోగం పోతుందనే భయంతో ఈడాక్యుమెంట్ను రద్దుచేయడం జరిగింది). రిజిస్ట్రేషన్ సమయంలో ఒకరి భూమి ఒకరికి చేయాలంటే డెత్ సర్టిఫికెట్ ఎమ్మార్వో ధృవీకరించాలి కానీ కళ్యాణదుర్గం సబ్ రిజిస్టర్ అమిలినేని రామ్మోహన్ రిజిస్ట్రేషన్ చేసేసమయంలో ఆసర్టిఫికెట్ గ్రామపంచాయతీ అధికారి మాత్రమే సంతకం చేశారు అంటే ఇది పూర్తి నకిలీ డెత్ సర్టిఫికెట్ అదికూడా 2004వ సంవత్సరంలో ఇచ్చినట్టు సృష్టించారు .రిజిస్ట్రేషన్ సమయంలో కళ్యాణదుర్గం సబ్‌రిజిస్టర్ అమిలినేని రామ్మోహన్ ఒకరి భూమి మరొకరికి రిజిస్ట్రేషన్ చేయాలంటే రిజిస్ట్రేషన్ రూల్స్ ప్రకారం ఆర్టెన్ పాస్బుక్ పట్టా అడంగల్ వంటి పత్రాలను క్లుప్తంగా పరిశీలించాలి కానీ ఈయన అవి ఏమి కూడా పూర్తిస్థాయిలో పరిశీలించలేదు అడంగల్ కాపీలో ఎమ్మార్వోకార్యాలయంవారు ఇచ్చినట్టు మాత్రమే ఉంది అందులో ఎమ్మార్వో సంతకం ఎక్కడా కూడాలేదు. రిజిస్ట్రేషన్ రూల్‌ప్రకారం విభాగపు దస్తావేజులు నందు సమాన భాగాలు లేనందున ప్రభుత్వానికి చెల్లించాల్సిన నాలుగుశాతం ఫీజును కేవలం ఒక్క శాతం మాత్రమే ఫీజు చెల్లించి రిజిస్ట్రేషన్ శాఖకు,ప్రభుత్వ ఖజానాకు కళ్యాణదుర్గం సబ్‌రిజిస్టర్ అమిలినేని రామ్మోహన్ గండి కొట్టడం జరిగింది. పై కథనాలకు సంబంధించి ప్రింట్,ఎలక్ట్రానిక్ పత్రికల్లో పెద్దఎత్తున కథనాలు వచ్చాయి. వాటిపైకూడా విచారించి తగుచర్యలు తీసుకోగలరు. కళ్యాణదుర్గం సబ్ రిజిస్టర్ అమీలినేని రామ్మోహన్ గారు వైయస్సార్‌కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వంలో అప్పట్లో పనిచేసిన ఒక మాజీ మంత్రి మాటలు విని కళ్యాణదుర్గం చుట్టుపక్కల ప్రభుత్వ ప్రైవేటు భూములను పెద్ద ఎత్తున ఎటువంటి అనుమతులు లేకుండా విచ్చలవిడిగా పెద్ద మొత్తంలో లంచాలు తీసుకొని భూములను ఇష్టాను రాజ్యంగా రిజిస్ట్రేషన్లు చేయడం జరిగింది వాటిపై పూర్తిస్థాయిలో విచారించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. కళ్యాణదుర్గం లో సబ్ రిజిస్టర్ అమిలినేని రామ్మోహన్ కొంతమంది డాకుర్మెంట్ రైటర్లను తొత్తులుగా ఏర్పాటు చేసుకొని ఎవరైతే అధిక మొత్తంలో డబ్బులు ఇస్తారో ఆ డాక్యుమెంట్ రైటర్ లో పత్రాలు మాత్రమే మొదట రిజిస్ట్రేషన్లు చేస్తారు ఎవరైతే డబ్బులు తక్కువ ఇస్తారో వారి డాక్యుమెంట్లు తిరస్కరిస్తారు వీటిపై కూడా విచారణ జరిపించాలని కోరుతున్నాం .ఇదే కళ్యాణదుర్గం లో సబ్ రిజిస్టర్ అమిలినేని రామ్మోహన్ గతంలో ఒక రైతు వద్ద నుండి 10,00,000 లక్షల రూపాయలు లంచం తీసుకొని ఒకరి భూమి మరొకరికి రిజిస్ట్రేషన్ చేయడం వల్ల అప్పటి రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు ఇతనిపై సస్పెన్షన్ వేటు వేయడం జరిగింది. సస్పెన్షన్ వేటు అనంతరం రిజిస్ట్రేషన్ శాఖ కార్యాలయంలోని పెద్దలకు పెద్ద ఎత్తున లంచం మిర్చి తిరిగే కళ్యాణదుర్గం సబ్ రిజిస్టర్ కార్యాలయానికి పోస్టింగ్ తెచ్చుకోవడం జరిగింది.

అనంతపురంలో వెలుగు చూసిన మరో భారీ భూ కబ్జా

మొదటిపేజీ తరువాయి... నిర్ధారించ బడ్డాయని బాధితుడు వై.భాస్కర్‌రెడ్డి తెలియజేశారు. అయితే 185/2020 నఖిలీ డాక్యుమెంట్ నఖిలీ సృష్టికి సబంధించి 1961లోనే బి.లక్ష్మిదేవికి విక్రయించిన తర్వాత ఎలాంటి హక్కులు లేని గొల్ల పల్లి సీతారామయ్య వారసులు, వీరి కుటుంబానికి చెందిన 8 మంది గొల్లపల్లి నరసింహయ్య, జిఎల్ఎన్.శ్రావణ్‌కుమార్, గొల్లపల్లి నరహరి తదితరులు కుమ్మక్కై 4-1-2020లో 49,72,000 విలువతో డాక్యుమెంట్‌నెంబర్ 185/2020 బుక్‌నెంబర్-1, సిఎస్‌నెంబర్ :152/2020 ద్వారా మంజూరి తిరుమల రెడ్డి, తన భార్య మంజూరు స్వర్ణలత పేరు మీదుగా నఖిలీ సేల్ డీడ్ రాసుకున్నారని ప్రస్తుతం జిల్లా అధికారులకు బాధితుడు వై.భాస్కర్‌రెడ్డి ఫిర్యాదులో తెలిపారు. ఈ సందర్భంగా పలు సర్వే నెంబర్లు అక్రమంగా కలిశాయని, భాస్కర్‌రెడ్డి వెల్లడించారు. 1961 తర్వాత కాలంలో హక్కులు లేని ఈ 8వద్ద ఎలాంటి సబ్ డివిజన్ కాపీలు కానీ, రెవెన్యూ ఆధారాలు కానీ లేవని, బాధితులు తెలిపారు. ఈ 185/2020 దస్త్రంలో సంబంధం లేని పలు సర్వే నెంబర్లను ఆయన వెల్లడించారు. సర్వే నెంబర్లు 102, 102-5, 102-23, 102-10, ప్లాట్ నెంబర్ 10ని కింద అక్రమంగా కలిపి చూపించారని బాధితులు తెలిపారు. ఈ చెల్లుబాటు కాని నకిలీ దస్త్రాన్ని ఆసరాగా తీసుకుని వై.భాస్కర్‌రెడ్డికి చెందిన ప్లాట్ నెంబర్:06, సర్వే నెంబర్ 102-6లో మున్సిపల్ ట్యాక్స్ అకౌంట్ తెరిచి బోర్డులు పెట్టి తమపై బెదిరింపులకు దిగుతున్నారని వై భాస్కర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ల్యాండ్ గ్రామర్ మంజూరు తిరుమల రెడ్డిపై అనంతపురం రూరల్, అనంతపురం టూ టౌన్, అనంతపురం నాల్గవ పట్టణంలో పలు ఫిర్యాదులు ఉన్నాయని, ఎఫ్ఐఆర్‌లుగా కేసులు నమోదయ్యాయని ఆయన వివరించారు. ఈ భూ వ్యవహారంకు సంబంధించి జి.శ్రీకాంత్‌చౌదరి (సర్వే నెంబర్ 39/2) రాజేంద్ర, కృష్ణమూర్తి (సర్వే నెంబర్ 402-2), కె.మంజుళ (సర్వే నెంబర్ 402-2), జి.లక్ష్మిదేవి (సర్వే నెంబర్ 102), వైభాస్కర్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి (సర్వే నెంబర్ 102-6), అదే విధంగా ఎస్.గోవిందరాజులు, జి.రాఘవేంద్ర, సుధాకర్‌రెడ్డి, వై.లక్ష్మిదేవి, బాధితులుగా ఫిర్యాదులో పేర్కొన్నారు. వై.భాస్కర్‌రెడ్డి, బాధితుల పోరాట సమితిగా ఏర్పడి జిల్లా అధికారులకు పలు డిమాండ్లను ముందు ఉంన్నారు. మంజూరి తిరుమలరెడ్డిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని, ఎలాంటి అహక్కులు లేని నఖిలీ డాక్యుమెంట్లు 185/2020 రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయాలని, మున్సిపల్ ఆఫీసర్లు అక్రమ ట్యాక్సులు రద్దు చేయాలని తదితర డిమాండ్లతో జిల్లా అధికారులను బాధితులు కలిశారు.

తాడిపత్రిలో భూ వ్యవహారంలో నలుగురు ఉద్యోగులు సస్పెన్షన్

మొదటిపేజీ తరువాయి... వ్యత్యాసాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురాకపోవడం, తదితర ఆరోపణలపై సోమశేఖర్‌ను సస్పెన్షన్‌తోపాటు చార్జ్ మెమో జారీ చేశారు. అదే విధంగా మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ బి.ఈశ్వర్‌రెడ్డి, గ్రామ రెవెన్యూ అధికారి కె.వెంకటస్వామి, జూనియర్ అసిస్టెంట్ ఎస్.మహ్మద్ షఫిలు కూడా అవసరమైన విచారణ నివేదిక సమర్పించక పోవడం, రికార్డుల్లోని ముఖ్యమైన అంశాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురాకపోవడం, సంబంధిత రెవెన్యూ ల్యాండ్ సీలింగ్ రికార్డులను దృవీకరించక పోవడం తదితర కారణాలతో వారిని సస్పెండ్ చేయడంతోపాటు వారికి చార్జ్ మెమోలు జారీ చేశారు. ఇదే విధంగా అనంతపురం ఆర్డిఓ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దారుగా పని చేసే యు.రాజేంద్ర ప్రసాద్ కూడా ఆర్డిఓ కార్యాలయంలో ల్యాండ్ సీలింగ్ రిజిస్ట్రర్లఓ ఉన్న సిసి నెంబర్ 2963-75-టిడిపి, సర్వే నెంబర్ 770ఈ2 నమోదు పరిశీలించకపోవడం, తదితర అభియోగాలపై చార్జ్ మెమో యిచ్చారు. అలాగే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ల్యాండ్ రీ ఫార్మ్స్‌లో డిప్యూటెషన్‌పై పని చేసే జూనియర్ అసిస్టెంట్ కె.పవన్‌కుమార్ సంబంధిత భూ ఫైల్‌ను పరిశీలించే సమయంలో ల్యాండ్ సీలింగ్ రికార్డులను సక్రమంగా పరిశీలించకపోవడం తదితర ఆరోపణలపైన చార్జ్ మెమోకు గురయ్యారు. అలాగే అనంతపురం ఆర్డిఓ కార్యాలయంలో అప్పటి డిఏఓ ఇన్‌చార్జ్ ఎస్‌బి కుళ్లాయప్పకు కూడా ల్యాండ్ సీలింగ్ రిజిస్ట్రర్‌లోని కీలక నమోదులను సక్రమంగా పరిశీలించకపోవడం తదితర కారణాలపై చార్జ్ మెమోలు ఇచ్చారు. ఈ విధంగా తాడిపత్రి భూ వ్యవహారంలో నలుగురు ఉద్యోగులను సస్పెండ్ చేయడంతోపాటు ముగ్గురు ఉద్యోగులకు చార్జ్ మెమో జారీ చేయడం సంచలనంగా మారింది. ప్రభుత్వ భూములు, ల్యాండ్ సీలింగ్ భూములు, నిషేదిత ఆస్తులకు సంబంధిత రికార్డుల పరిశీలనలో విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేసిన రికార్డుల దృవీకరణలో లోపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించ బోమని బాధ్యతతో లోపాలను గుర్తించిన సందర్భంలో నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ఆనంద్ స్పష్టం చేశారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి

జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్

పుట్టపర్తి, ఆగస్టు 17 ప్రభాతవార్త

ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజల నుంచి అందిన ప్రతి అర్జీని బాధ్యతాయుతంగా పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమవారం పుట్టపర్తి రైల్వే స్టేషన్ సమీపంలోని రెవెన్యూ భవన్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల వినతులను కలెక్టర్ స్వీకరించి సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు, వినతులను నిర్లక్ష్యం చేయకుండా సత్వరమే పరిశీలించి అర్హత మేరకు పరిష్కరించాలని సూచించారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని, వాటి ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో నేడు మొత్తం 224 అర్జీలు రాగా వాటిపై తగు చర్య తీసుకొని పరిష్కరించు నిమిత్తం సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ ఎండార్స్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ,ఎస్‌డిసి విజయ కుమారి, పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పీఏబీఆర్‌లో 1.863 టీఎంసీలకు చేరిన నీటి మట్టం

-మోపిడి లింక్ ఛానల్ ద్వారా డ్యాంకు తుంగభద్ర జలాలు

పీఏబీఆర్‌లోకి చేరుతున్న తుంగభద్ర జలాలు

ఉరవకొండ, ఆగస్టు 17 ప్రభాతవార్త

పీఏబీఆర్‌లో (పెన్న అహోబిళం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్) నీటి మట్టం సోమవారం1.863 టీఎంసీలకు చేరింది. తుంగభద్ర జలాశయం నుండి ఈనెల 10వ తేదీన హెచ్ఎల్‌సీకు నీటిని విడుదల చేయగా ఆనీరు ఈనెల 15న నింబగల్లు హెడ్ చేరిన విషయం తెలిసిందే. దీంతో నీటిని మోపిడి లింక్ ఛానల్ ద్వారా పీఏబీఆర్‌కు మళ్లిస్తున్నారు. పీఏబీఆర్ పూర్తి నీటి సామర్థ్యం 11.100 టీఎంసీలు (443.000 మీటర్లు) కాగా ప్రస్తుతం నీటి మట్టం 1.863 టీఎంసీలకు చేరింది. డ్యాంకు లింక్ ఛానల్ ద్వారా 240 క్యూసెక్కుల నీరు చేరుతోంది. రైట్ కెనాల్ ద్వారా 15 క్యూసెక్కులు, విద్యుత్ ఉత్పత్తికి 15 క్యూసెక్కులు, తాగునీటికి 55 క్యూసెక్కులు, ఎవాబరేటింగ్, గ్యాలర్ కింద 25 క్యూసెక్కులు చొప్పున మొత్తం 110 క్యూసెక్కుల అవుట్ ఫ్లో కొనసాగుతోందని డ్యాం అధికారులు తెలిపారు.

ఎంపీడీవో లేక .. కార్యాలయానికి వచ్చే ప్రజలు అవస్థలు

దీర్ఘకాలిక సెలవులో ఎంపీడీవో సూర్యనారాయణ.. డిప్యూటీ ఎంపీడీవో కూడా సెలవుపై

ఎంపీడీవో కార్యాలయం

కంబదూరు ఆగస్టు 17 , ప్రభాతవార్త

కంబదూరు మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో కీలక అధికారులు అందుబాటులో లేకపోవడంతో పలు అవసరాల నిమిత్తం కార్యాలయానికి వచ్చే మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కంబదూరు ఎంపీడీవో సూర్యనారాయణ దీర్ఘకాలిక సెలవుపై వెళ్లగా, డిప్యూటీ ఎంపీడీవో కూడా సెలవులో ఉండటంతో మండల పరిషత్ కార్యాలయంలో పరిపాలనా వ్యవహారాలపై ప్రభావం పడుతున్నట్లు ప్రజలు వాపోతున్నారు.మండల పరిధిలోని 42 గ్రామాల్లో ప్రజలకు సంబంధించిన పలు సమస్యలు, గ్రామపంచాయతీ అభివృద్ధి పనులు, పారిశుద్ధం, తాగునీరు, మౌలిక వసతులు తదితర అంశాలపై అధికారులను సంప్రదించాల్సిన పరిస్థితి ఉంటుంది. అయితే ప్రస్తుతం కీలక అధికారులు ఇద్దరూ అందుబాటులో లేకపోవడంతో తమ సమస్యలను ఎవరికి విన్నవించుకోవాలో తెలియక ప్రజలు అయోమయానికి గురవుతున్నారు.గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు తక్షణమే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని, మండల పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు నిర్వహించే అధికారిని నియమించాలని ప్రజలు కోరుతున్నారు. గ్రామ స్థాయి పరిపాలనకు ఇబ్బందులు తలెత్తకుండా ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమాల లక్ష్యాలను 22 లోగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

అనంతపురం కలెక్టరేట్ ఆగస్టు 17 ప్రభాతవార్త

వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 22వ తేదీ స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమానికి సంబంధించి అనంతపురం జిల్లాలో పర్యటించే అవకాశం ఉందని, ఈ నేపథ్యంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమాల లక్ష్యాలను అధికారులు ఈనెల 22 లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. సోమవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు సీఎం పర్యటన నేపథ్యంలో కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ పై వివిధ శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సీఎం పర్యటన నేపథ్యంలో, కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ కి సంబంధించి కేటాయించిన లక్ష్యాలను ఈనెల 22వ తేదీ లోపల పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సీఎం పర్యటనకు ఇంకా ఐదు రోజులు గడువు ఉందని, అధికారులందరూ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమాల లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో డిపిఓ నాగరాజు నాయుడు, జిల్లా పరిషత్ సీఈవో విజయలక్ష్మి, డిఆర్డిఏ పిడి శైలజ, మెప్మా పీడీ విశ్వజ్యోతి, హౌసింగ్ పీడీ శైలజ, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అందరికీ ఇసుక అందుబాటులో ఉంచాలి

జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 17 ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్

జిల్లాలో ఎలాంటి కొరత లేకుండా అందరికీ ఇసుక అందుబాటులో ఉంచేలా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ చాంబర్ లో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, మైన్స్ ఎడి ఆదినారాయణ, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ కె.శ్రీనివాసులు, ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, గ్రౌండ్ వాటర్ డిడి గంగాధర్, డిపిఓ నాగరాజునాయుడు, కమిటీ మెంబర్లు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రజలందరికీ ఇసుక సులభంగా, అందుబాటులో ఉంచడమే లక్ష్యంగా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. డీకాస్టింగ్ పట్టా భూములకు సంబంధించి స్టేట్ క్లియరెన్స్ మరియు అనుమతులు తీసుకు రావడానికి రెండు ప్రతిపాదనలకు ఆమోదం తెలిపారు. కంబదూరు మండలం నూతిమడుగు గ్రామంలోని ఓపెన్ సాండ్ రీచ్‌కి సంబంధించి ఇసిసిఎఫ్ అనుమతులు, తదితర క్లియరెన్స్‌లు సాధించడానికి కమిటీ ఆమోదం తెలిపింది. కర్తలపర్తి ఓపెన్ సాండ్ రీచ్‌కు ఇసిసిఎఫ్‌తో సహా అన్ని రకాల అనుమతులు పూర్తి కావడంతో, త్వరలోనే టెండర్లు పిలవాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఇసుక కొరత లేకుండా, అందరికీ అందుబాటులోనే లభించేలా చర్యలు వేగవంతం చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

కీ.శే. పల్లె ఉమా జయంతి సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు

కీ.శే.పల్లె ఉమా జయంతి వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యాలు

అనంతపురం, ఆగస్టు 17 ప్రభాతవార్త బ్యూరో

శ్రీ బాలాజీ విద్యా సంస్థల ఫౌండర్, కరెస్పాండెంట్, మాజీ మంత్రి డా.పల్లె రఘునాథ రెడ్డి సతీమణి కీ.శే. పల్లె ఉమా జయంతిని పురస్కరించుకుని పీవీకేకే ఇంజినీరింగ్ కళాశాలలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా డా.పల్లె రఘునాథ రెడ్డి మాట్లాడుతూ..ప్రతి విజయవంతమైన వ్యక్తి వెనుక కుటుంబ సభ్యుల సహకారం ఎంతో కీలకమని అన్నారు. శ్రీ బాలాజీ విద్యా సంస్థల అభివృద్ధిలో పల్లె ఉమా సహకారం, ప్రోత్సాహం మరువలేనిదని తెలిపారు. ఆమె అందించిన నైతిక మద్దతు తనకు రాజకీయ, విద్యా రంగాల్లో ప్రజలకు సేవ చేయడానికి ఎంతో బలాన్నిచ్చిందని పేర్కొన్నారు. కీ.శే.పల్లె ఉమా స్మారకంగా ఏర్పాటు చేసిన బాలాజీ సేవా సమితి ఆధ్వర్యంలో పీవీకేకే ఇంజినీరింగ్ కళాశాల, పీవీకేకే పాలిటెక్నిక్, శ్రీ బాలాజీ ఎంబి, ఎంసీఎ, ఫార్మసీ కళాశాలలు, శ్రీ కృష్ణదేవరాయ వ్యవసాయ, ఉద్యాన కళాశాలల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో శ్రీ బాలాజీ విద్యా సంస్థల ఛైర్మన్ డా.పల్లె కిషోర్, యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, ప్రిన్సిపాళ్లు డా. బండి రమేశ్ బాబు, డా.సుబ్బారావు, డా.మన్మధేశ్వర రెడ్డి, డా.ప్రదీప్, డా.వైభవ్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొని కీ.శే.పల్లె ఉమాకి ఘనంగా నివాళులు అర్పించారు.

ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం వీడాలి

- ప్రజల అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలి - జిల్లా జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ - పీజిఆర్ఎస్‌కు 526 అర్జీలు వచ్చాయి

అనంతపురం కలెక్టరేట్ ఆగస్టు 17 ప్రభాతవార్త



ప్రజలతో అర్జీలు స్వీకరించిన జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్

సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ పిజిఆర్ఎస్ సమావేశం భవన్‌లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక పబ్లిక్ గ్రీవెన్స్ రీ డ్రెస్సెల్ మరియు రెవెన్యూ క్లినిక్ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు హాజరై పలు సమస్యలతో కూడిన అర్జీలను సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ తో పాటు డిఆర్ఓ మాలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లుఆనంద్,రామ్మోహన్ మల్లికార్జున రెడ్డి,కిరణ్మయి, జిల్లాపౌరసరఫరాల శాఖ మేనేజర్ రమేష్ రెడ్డి ప్రజల నుండిఅర్జీలనుస్వీకరించారు. మొత్తం అర్జీలు 526 కాగా ఇందులో రెవెన్యూ కు సంబంధించి 262 అలాగే 264 దాకా రెవెన్యూ క్లినిక్ అర్జీలు వచ్చాయి. ఈసందర్భంగా అధికారులను ఉద్దేశించిజిల్లాజా యింట్ కలెక్టర్ మాట్లాడుతూ అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యాన్ని విడాలని సదరు అర్జీలకు సంబంధించిన ఆడిట్ కు ప్రాధాన్యతగా పూర్తి చేయాలని ఇందులో నాణ్యతతోకూడిన చర్యలను చేపట్టి బియాండ్ ఎస్ఎల్ఏ లేకుండా ఆయా సమస్యలనునిర్ణీతసయంలో అర్జీల సమస్యలను బాధ్యతతో పరిష్కరిం చాలని జాయింట్ కలెక్టర్ ఆయా శాఖల అధికారుల నుఆదేశించారు. వివిధ సమస్యలపై స్వీకరించిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలు పెండింగ్ లేకుండా వెంటనే పరిష్కరిం చాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించే అర్జీలకు తప్పనిసరిగా ఎండార్స్మెంట్ ఇచ్చి అర్జీదారుల్లో భరోసా కల్పించాలని తెలిపారు. అర్జీలు పదే పదే రీ ఓపెన్ కి తావు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు ఇచ్చిన ప్రతి విజ్ఞప్తిని సకాలంలో పరిష్కరించడం ద్వారా ప్రజలకు అధికారులపై విశ్వాసం కలుగుతుందన్నారు. సీ.ఎమ్.ఓ కార్యాలయం మరియు ప్రజా ప్రతినిధుల ద్వారా వచ్చిన అర్జీలను కూడా సత్వరమే పారదర్శకంగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి సాలు రెడ్డి, జడ్పీ సీఈఓ విజయలక్ష్మి ,డి ఆర్ డి ఏ పి డి శైలజ,